



నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

గుంటూరు పల్నాడు

శనివారం 18 అక్టోబర్ 2025 - పేజీలు 8




చికెన్ వ్యర్థాలు చేపల చెరువులో వేస్తే కఠిన చర్యలు

ఇందుకోసం ప్రత్యేక బృందాలు ఏర్పాటు

అక్రమంగా మాంసం విక్రయించే వారిపై కఠిన చర్యలు

# చికెన్ దుకాణాలకు.. లైసెన్సులు..!

" రాష్ట్ర వ్యాప్తంగా చికెన్ దుకాణాలకు లైసెన్సుల విధానాన్ని ప్రవేశపెట్టినందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు రాష్ట్ర మాంసాభివృద్ధి సంస్థ నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించి కొన్ని విధివిధానాలను కూడా ఖరారు చేశారు. ఇదే జరిగితే ఇకనుంచి లైసెన్స్ ఉన్న కోళ్ల ఫారం నుంచి మాత్రమే వినియోగదారులు చికెన్ కొనుగోలు చేయాల్సి ఉంటుంది. కోళ్లకు కూడా ట్యాగ్ చేసి మాంసం వినియోగిస్తారు. ట్యాగ్ చేయడం ఎలా ఏ ఫామ్ నుంచి కోడి చికెన్ షాప్‌కి వస్తుందో తెలుసుకునే వీలు ఉంటుందని చెబుతున్నారు. ఇలా చేయడం వల్ల వినియోగదారులకు నాణ్యమైన కోడి మాంసాన్ని సరసమైన ధరలకు విక్రయించే అవకాశం ఉంటుంది. చికెన్ వ్యాపారాలు చేసే అక్రమాలను కూడా అడ్డుకునే అవకాశం ఉంటుందంటున్నారు. ఇది ఎంతవరకు సఫలీకృతం అవుతుందో వేసి చూడాల్సిందే. "

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

చికెన్ అమ్మకాల్లో కూడా కొత్త విధానాలను తీసుకొచ్చేందుకు ప్రభుత్వం కొన్ని నిర్ణయాలు తీసుకోబోతోంది. ఈ మేరకు రాష్ట్ర మాంసాభివృద్ధి సంస్థకు కొన్ని సూచనలు చేసింది. ఈ సంస్థ ప్రభుత్వ నిబంధనలను అమలులోకి తెచ్చేందుకు ఇటీవల కొన్ని కీలకంగా నిర్ణయాలు తీసుకుంది. చికెన్ వ్యాపారంలో అక్రమాలను అరికట్టేందుకు పటిష్ట చర్యలు తీసుకోవడంతోపాటు, కొత్తగా లైసెన్సింగ్ విధానాన్ని తీసుకురావాలని రాష్ట్ర మాంసాభివృద్ధి సంస్థ నిర్ణయించింది. 'ప్రతీ చికెన్ దుకాణానికీ లైసెన్స్ ఇవ్వాలి. ఏ ఫారం(పౌల్ట్రీ) నుంచి కోళ్లు వచ్చాయి. అనే విషయాన్ని తెలుసుకోవచ్చు. దుకాణదారుడు అతని వద్ద ఉన్న కోళ్లను ఎవరికి విక్రయించాడో కూడా కనుగొనవచ్చు. ఈ అంశాలను ట్రాక్ చేసేలా పకడ్బందీ వ్యవస్థను తీసుకురావాలి' అని మాంసాభివృద్ధి సంస్థ బోర్డు నిర్ణయించింది. విజయవాడలోని పశు సంవర్ధకశాఖ డైరెక్టర్ కార్యాలయంలో ఇటీవల జరిగిన సమావేశంలో ఈ మేరకు తీర్మానించారు. వైకాపా హయాంలో జరిగిన మాంసం మాఫియా అక్రమాలను బయటకు తీసి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. సంస్థ ఛైర్మన్ చంద్ర దండు ప్రకాష్‌నాయుడు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో డైరెక్టర్లు ప్రవీణ, అజ్మద్దీన్, పశు సంవర్ధక శాఖ సంచాలకులు టి.దామోదర్‌నాయుడు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో తీసుకున్న కీలక నిర్ణయాలను కూడా అధికారులు వెల్లడించారు.

### నిర్ణయాలు ఇలా ఉన్నాయి

చికెన్, మటన్ దుకాణాలను అన్ని నగరాల్లో కొన్ని నిబంధనలు పెట్టి క్రమ బద్ధీకరిస్తారు. మున్సిపాలిటీల్లో మాంసం దుకాణాలపై ఆకస్మిక దాడులు చేపట్టి నాణ్యతను పరిశీలించి అక్రమార్కులపై అవసరమైతే కేసులు కూడా నమోదు చేస్తారు. గుర్తింపు పొందిన చికెన్ షాపుల నుంచే హెూటళ్ల నిర్వాహకులు మాంసం కొనుగోలు చేయాలి. ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తే. చికెన్ షాప్ యాజమాన్యంతో పాటు, మాంసం కొనుగోలు చేసిన హెూటల్ యాజమాన్యై కూడా చర్యలు తీసు కునేలా నిబంధనలను

వివరాలు 2లో...

## క్రాకర్స్ పేలిన ప్రమాదాల్లో ప్రాణాలుపోతున్నా..

# పాఠాలు నేర్వరా..!



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** దీపావళి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లాలో వారం రోజులు ముందుగానే దీపావళి మందులు నగరాలకు పట్టణాలకు పల్లెలకు కూడా చేరాయి. చిన్నపిల్లల తుపాకులు మొదలుకొని పెద్దలు కాల్చే లక్ష్మీ బాంబులు, ఆటం బాంబులు (దీపావళి సందర్భంగా కాల్చే మందుల పేర్లు) వరకు అన్ని రకాల మతాబులు, అలాగే మిర్చి బాంబుల నుండి కాకర పువ్వొత్తుల వరకు అన్ని రకాల కొత్త వెరైటీలతో క్రాకర్స్ స్టాల్స్ లు దీపాల వెలుగులతో ఆకర్షణీయంగా వెలిగిపోతున్నాయి. నగరాలు పట్టణాలలో ఇంకా అనుమతులు జారీ ప్రక్రియ పూర్తికాకముందే ఆయా స్టాల్స్ వద్ద భారీ ఎత్తున జనం మందు గుండు సామాగ్రి కొనుగోలు చేసేందుకు బార్లు తీరుతున్నారు. ఇదే అదునుగా భావిస్తున్న వ్యాపారులు, మరోవైపు అధికారులు చేతనైన మేరకు సంపాదించుకుందామనే భావనలో నాలుగు రోజులుగా బిజీబిజీగా ఉంటున్నారు. అనుమతుల కోసం అందజేసిన దరఖాస్తులను పరిశీలన పేరుతో రెవెన్యూ పోలీస్ మున్సిపల్ శాఖ అధికారులతో పాటు అగ్నిమాపక శాఖ అధికారులు, మరోవైపు జీఎస్టీ అధికారులు, ఇంకోవైపు విజిలెన్స్ అధికారులు అంటూ షాపులు చుట్టూ శుక్రవారం నుండే ప్రదక్షిణలు చేయడం ప్రారంభించారు. అధికారికంగా షాపులు ప్రారంభించక ముందే అనధికారికంగా షాపులు నిర్వహిస్తుండడంతో అధికారులు మాకేంటి అంటూ చేతులు చాస్తున్నట్లుగా వినికిడి. అనుమతులు జారీ చేసే షాపుల వద్ద రక్షణ చర్యలు కచ్చితంగా, అనుమతులు లేని షాపులు నిర్వహించడం వీలు లేదని, అధికారులు పండగ పూర్తయ్యే వరకు

2లో

**అనుమతులు 13 షాపులు 16...**

గుంటూరు టౌన్ -1 పరిధిలోని గుజ్జనగుండ్లలో ఉన్న హనుమయ్య కంపెనీ ప్రాంగణంలో కొత్తగా క్రాకర్స్ షాపులు ఏర్పాటు చేసేందుకు శుక్రవారం రాత్రి నాటికి 13 షాపులకు అనుమతులు ఇచ్చినట్లుగా గుంటూరు -1 అగ్నిమాపక శాఖ అధికారి వెల్లడించారు. అనుమతులు లేకున్నా హనుమయ్య కంపెనీ ప్రాంగణంలో 16 షాపులు ఏర్పాటు చేసినట్లుగా భారీ స్థాయిలో హెూర్డింగులను ఏర్పాటు చేశారు. ఈ ప్రక్రియ నిబంధనకు విరుద్ధంగా జరుగుతున్నప్పటికీ హెూర్డింగ్ ఏర్పాటు చేసేందుకు, అదనపు షాపులు ఏర్పాటు చేసేందుకు అనుమతులు లేకపోయినప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదు.

### ఆర్టీసీ సేవలు

# మెరుగు పరచండి

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** జిల్లాలో ఆర్టీసీ సేవలు మెరుగు పరచాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అధికారులను ఆదేశించారు. బస్టాండ్లలో తాగు నీరు, టాయిలెట్లు వసతులు అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేయాలన్నారు శుక్రవారం సాయంత్రం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆర్టీసీపై సమీక్ష సమావేశం నిర్వహించారు. నడపాలన్నారు.



ఈ కార్యక్రమంలో ఆర్టీసీ రీజనల్ మేనేజర్ అజిత కుమారి, డీఈవో చంద్రకళ తదితరులు పాల్గొన్నారు....


రైతు సోదరులకు ఉపయోగాలు

## అభివృద్ధి పథంలో తెనాలి వ్యవసాయ మార్కెట్ కమిటీ

eNAM

**ఈ-నామ్ యొక్క ముఖ్య లక్షణాలు**

- ఈ-నామ్ వేదిక ద్వారా రైతులు తమ ఉత్పత్తులను సమీపంలోని ఈ-నామ్ మార్కెట్లు / యఫ్.పి.ఓ. సేకరణ కేంద్రాలు / WDRA గుర్తింపు పొందిన గిడ్డంగుల ద్వారా వ్యాపారం చేయడానికి వీలు కల్పిస్తుంది మరియు వ్యాపారులు ఎక్కడి నుండైనా ఆన్‌లైన్ వేలంలో పాల్గొనటానికి వీలు కల్పిస్తుంది.
- ఈ-నామ్‌లో ఉన్న వ్యవసాయ మార్కెట్ కమిటీ (APMC) సంబంధిత సేవలు మరియు సామాచారం కోసం ఒకే చోట సేవలను అందిస్తుంది. ఇందులో మార్కెట్ గేట్ ప్రవేశం, శాస్త్రీయ పద్ధతుల్లో నాణ్యతను పరిరక్షించడం, ఇ-వేలం, తూకం, ఇతర సేవలతో పాటు నేరుగా రైతు ఖాతాలోకి బహుళ ఇ-చెల్లింపు ఎంపికలు ఉన్నాయి.
- మార్కెట్ రుసుము యొక్క సింగిల్ పాయింట్ లెవి : అంటే రైతు నుండి హోల్‌సేల్ కొనుగోలుపై మాత్రమే చెల్లించాల్సిన రుసుములు మరియు ఉత్పత్తుల తదుపరి వ్యాపారం కోసం రుసుము అవసరం లేదు.
- వ్యవసాయ ఉత్పత్తుల నాణ్యతా ప్రమాణాల సమన్వయం : 209 ఉత్పత్తులకు వ్యాపారం చేసే సారామితులు నిర్వచించబడ్డాయి.
- ఉత్పత్తుల ధరలు, వాతావరణ సమాచారం, GPS ఆధారిత ఈ-నామ్ మార్కెట్ గుర్తింపు 100 కిలో మీటర్ల వ్యాసార్థం మరియు గిడ్డంగి మరియు రవాణ మద్దతు.



**రైతుకు లాభాలు**

- వాణిజ్యంలో పారదర్శకత
- మెరుగైన ధర
- ఉత్పత్తులను విక్రయించడానికి మరిన్ని మార్కెట్లు
- ధరలు మరియు నిజ సమయ సమాచారం
- ఇతర మార్కెట్‌లలో వ్యాపారం
- ఆన్‌లైన్ ఆవిష్కరణల విధానం
- ఆరోగ్యకరమైన ఆర్థిక ప్రొఫైల్‌ను నిర్మించుకోగలుగుతారు

**కె.శ్రీనివాసరావు**
RJDM & మరియు పర్సన్ ఇన్‌చార్జ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ

**డి.సిహెచ్.సుబ్బారావు**
ఉన్నతశ్రేణి కార్యదర్శి, వ్యవసాయ మార్కెట్ కమిటీ, తెనాలి

# వర్కర్స్ గ్రీవెన్స్ లో అర్జీల పరిష్కారాన్ని కృషి



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** నగర పాలక సంస్థలో విధులు నిర్వహించే కార్మికులు , ఉద్యోగుల సమస్యల పరిష్కారానికే ప్రత్యేకంగా గ్రీవెన్స్ నిర్వహిస్తున్నామని, కార్మికులు ఉద్యోగులు తమ సమస్యలపై నేరుగా తమకు అర్జీలు, ఫిర్యాదులు అందించవచ్చని నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. శుక్రవారం నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశాల మేరకు నగర పాలక సంస్థ కార్మికులు, ఉద్యోగులు సమస్యల పరిష్కారం కొరకు వర్కర్స్ గ్రీవెన్స్ ని కమిషనర్ ఛాంబర్ లో అదనపు కమిషనర్ నిర్వహించారు. అదనపు కమిషనర్ మాట్లాడుతూ విభాగాల వారీగా కార్మికులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారంకు ప్రతి నెల వర్కర్స్ గ్రీవెన్స్ నిర్వహిస్తామని, గ్రీవెన్స్ లో అందే అర్జీలను, ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని విభాగాదిపతులకు స్పష్టం చేశారు. కార్మికులు కూడా తమకు అందే జీతాలు, ఇతర అలవెన్స్ ల సమస్యలపై గ్రీవెన్స్ లో నేరుగా తమ దృష్టికి తేవాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సిహెచ్.శ్రీనివాస్, ఎంహెచ్ఓ డాక్టర్ లక్ష్మీనారాయణ, ఈఈ కోటేశ్వరరావు, మేనేజర్ బాలాజీ బాషా, విభాగ సూపరిండెంట్లు, కార్మిక సంఘాల నాయకులు మధుబాబు, మాల్యాద్రి, ముత్యాలరావు, శంకర్రావు, రవికుమార్ లు పాల్గొన్నారు.

# చికెన్ దుకాణాలకు లైసెన్సులు..!

మొదటి పేజీ తరువాయి

రూపొందించారు. స్టెరాయిడ్లు వాడిన కోళ్ల అమ్మకాలను పూర్తిగా నియంత్రించడం. చికెన్ దుకాణాల వ్యర్థాలను తీసుకువెళ్లి చేపలకు ఆహారంగా వాడుతున్న మాఫియాను అరికట్టడం చేస్తారు. ఈ వ్యర్థాలను చేపల చెరువులో వేస్తున్న వ్యక్తులను గుర్తించి వారిపై చర్యలు తీసుకుంటారు. అంతేకాదు అవసరమైతే బలంగా కేసులు కూడా నమోదు చేయాలని నిర్ణయించారు. చికెన్ దుకాణాల వ్యర్థాలను సేకరించి ప్రజారోగ్యానికి ఇబ్బంది కలగని రీతిలో డిస్పోజ్ చేయాలని చికెన్ షాప్ యాజమానులను ప్రభుత్వం ఆదేశించింది. అక్రమ కబేళాలపై దాడులు నిర్వహించడం. కేరళ, థాయ్‌లాండ్ వంటి ప్రాంతాలకు గోవులను అక్రమంగా తరలించకుండా ఉక్కుపాదం మోపాలని ప్రభుత్వం ఇప్పటికే అధికారులను ఆదేశించింది. పీ-4 విధానంలో మాంసాభివృద్ధి సంస్థ ద్వారా మున్సిపాలిటీలు, పంచాయతీల్లో ఒక్కో మోడల్ దుకాణం చొప్పున ఏర్పాటుకు చర్యలు తీసుకుంటారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే పశువుల సంతలను పర్యవేక్షించడం. ప్రజలకు నాణ్యమైన మాంసాన్ని అందుబాటులో ఉంచి.. ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యసాధన దిశగా అడుగులు వేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్ర మాంసాభివృద్ధి సంస్థ పనిచేయాల్సి ఉంటుంది. ఇప్పటికే ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలను తక్షణమే అమలు చేయాలని నిర్ణయించారు.

# గంజాయి రవాణా కేసులో ముగ్గురు నిందితులకు జైలు శిక్ష

**రూ.2,000/- జరిమానా విధించిన కోర్టు**

**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్ :** గంజాయి వంటి మాదక ద్రవ్యాల వినియోగం, విక్రయం, సరఫరాపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశించిన మేరకు జిల్లా పోలీసులు గంజాయి నిర్మూలనపై ప్రత్యేక దృష్టి సారించారు. లాలాపేట పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన గంజాయి రవాణా కేసులో నిందితులకు కోర్టు శిక్ష విధించడంలో లాలాపేట పోలీసుల కృషి చేశారు. గంజాయి రవాణా కేసులో నిందితులైన వరంగల్ కు చెందిన దానబోయిన సూర్య గుంటూరుకు చెందిన దరివేముల వెంకట సుబ్బా లక్ష్మి పల్లపు శ్రీను అను ముగ్గురికి 6 నెలల జైలు శిక్షతో పాటు రూ. 2,000/- జరిమానా విధిస్తూ గుంటూరు 1వ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి బి ఏ ఎల్ సత్యవతి తీర్పు ఇచ్చారు. 2017 ఏప్రిల్ 10 ఉదయం 8 గంటలకు లాలాపేట పోలీసులు కోనేరు రోడ్ వద్ద అనుమానాస్పదంగా ఉన్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద ఉన్న సంచిలో 3.5 కిలోల గంజాయి, ఒక ఆటోను స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తులో ఐదవ నిందితుడు బత్తుల వినయ్ కుమార్‌ను కూడా అరెస్ట్ చేసి, న్యాయస్థానంలో చార్జ్‌షీట్ దాఖలు చేశారు. విచారణలో ఒకరు నిందితుడు మరణించగా, ముగ్గురికి శిక్ష విధించబడింది. నాలుగవ నిందితుడు వినయ్ కుమార్ నిర్దోషిగా విడుదలైనట్లు తెలిపారు. అప్పటి లాలాపేట ఎస్.ఐ కె. నాగేంద్రరావు ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయగా అప్పటి సీఐ తిరుమల రావు ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. ప్రస్తుత లాలాపేట సీఐ శివప్రసాద్ సహకారంతో సి ఎం ఎస్ సీఐ నరసింహారావు పర్యవేక్షణలో కోర్టు కానిస్టేబుళు ప్రసాద్, కె. సురేష్ బాబు, కె. మహేష్ సాక్ష్యాధారాలను కోర్టుకు అందించగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ అశోక వాణి వాదనలు వినిపించి నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేశారని తెలిపారు. నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన అధికారులందరినీ జిల్లాతెలిపారు ఎస్పీ వకుల్ జిందాల్, ఐపీఎస్ అభినందించారు. గంజాయి వంటి మాదక ద్రవ్యాల రవాణా, విక్రయం, నిల్వ వంటి అక్రమ చర్యలపై పోలీసులు కఠిన చర్యలు కొనసాగిస్తారని, ఇలాంటి నేరాలకు పాల్పడిన వారిని తప్పించుకోనివ్వమని ఎస్పీ తెలిపారు.




# ముందస్తు గుర్తింపుతో బ్రెస్ట్ క్యాన్సర్ నివారించవచ్చు

**తెనాలి, మేజర్ న్యూస్:** ప్రపంచ బ్రెస్ట్ క్యాన్సర్ అవగాహన మాసోత్సవం సందర్భంగా వైద్యాధికారిణి డాక్టర్ వేముల ప్రియాంక ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆరోగ్యసిబ్బంది, విద్యార్థులచే నిర్వహించడం జరిగినది ఆడవారిలో రొమ్ముక్యాన్సర్ 40-50 ఏళ్ల మధ్యఎక్కువగా ముందస్తు లక్షణాలు గుర్తించకపోవడం వలన ఎక్కువగా మూడవదశలోకి వెళ్లడం జరుగుతుందన్నారు. స్త్రీ బెస్ట్ లో ఏమైనా గడ్డలు, ఎలర్జీ కానీ ఉన్నట్లయితే వెంటనే వైద్యాధికారులను సంప్రదించి తక్కువ సమయంలో చికిత్స పొందినట్లయితే పూర్తిగా నివారించుకోవచ్చు అన్నారు. ఐఈ అవగాహన ర్యాలీలో ట్రైబల్ గిరిజన సంక్షేమ గురుకులవసతి గృహడ్రాయింగ్ టీచర్ ఏ.అరుణకుమారి, జి.అనిల్ కుమార్, ఆరోగ్య విస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి, తెనాలి పట్టణసబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్, ఎస్.హెచ్ఐ జి. రవికుమార్, సూపర్వైజర్స్ బండారు మల్లేశ్వరరావు, తిరువీధుల రామప్రసాద్, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు తెనాలిమలేరియా,ఫైలేరియా సిబ్బంది పాల్గొన్నారు. ఈ అవగాహన ర్యాలీని శివాజీచౌక్ వరకు నిర్వహించి మానవహారంగా ఏర్పడి క్యాన్సర్ ని నివారిద్దాం, అవగాహన కల్పిద్దాం, క్యాన్సర్ నుంచి రక్షణ నినాదములతో ప్రజలకు అవగాహన కల్పించారు.

# 'ఏపీ ఎక్సైజ్ సురక్ష' మొబైల్ అప్లికేషన్ యాప్‌పై అవగాహన

**వినుకొండ మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నకిలీ మద్యం బెడదను అరికట్టడానికి ప్రవేశపెట్టిన 'ఏపీ ఎక్సైజ్ సురక్ష' మొబైల్ అప్లికేషన్ గురించి వినుకొండ ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ దేవర శ్రీనివాసరావు వినియోగదారులకు అవగాహన కల్పించారు.వినుకొండ లోని పలు మద్యం దుకాణాలు, బార్లలో సీఐ శ్రీనివాసరావు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా, మద్యం కొనుగోలుదారులు మరియు దుకాణ యజమానులకు 'సురక్షా యాప్' పనితీరు, దాని ద్వారా మద్యం నాణ్యతను ఎలా తెలుసుకోవచ్చనే అంశాలను ఆయన వివరించారు.నకిలీ, కల్తీ మద్యం అమ్మకాలకు అడ్డుకట్ట వేయడం యాప్ ఉద్దేశమని తెలిపారు.వినియోగదారులు తమ స్మార్ట్‌ఫోన్లలో ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని, కొనుగోలు చేసిన మద్యం సీసాపై ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా అది అసలైనదా, కాదా అనే వివరాలను తక్షణమే తెలుసుకోవచ్చు. యాప్‌లో స్కాన్ చేయగానే మద్యం సీసాకు సంబంధించిన తయారీ, అమ్మకం వివరాలు కనిపిస్తాయి, తద్వారా మద్యం నాణ్యతను ధృవీకరించుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్స్చేంజ్ సిబ్బంది పాల్గొన్నారు.




# క్రాకర్స్ పేలిన ప్రమాదాల్లో.. ప్రాణాలు పోయినా పాఠం నేర్వరా..!




అనుక్షణం అలర్ట్ గా ఉండాలని జిల్లా కలెక్టర్ పదేపదే చెబుతున్నప్పటికీ కిందిస్థాయి సిబ్బందికి లక్ష్మీ బాంబుల వలే స్పీడుగా పనిచేయకపోయినా సీమటపాకాయ్ పేలినప్పుడు వచ్చే శబ్దం అంత వేగాన్ని ఐనా అందుకుంటారేమో అని ఆశపడిన వారికి ఆశ భంగమే అవుతుంది.

**సిఫారసులు చేసిన వారికి మాత్రమే షాపులు..**

దీపావళి మందులు అమ్మకాలకు సంబంధించి సిఫారసులతోపాటు అధికారులను ప్రసన్నం చేసుకున్న వారికి మాత్రమే షాపులు నిర్వహించుకునేందుకు అనుమతులు జారీ చేస్తున్నట్లుగా తెలుస్తోంది. గుంటూరు తూర్పు నియోజకవర్గం లో మూడు షాపులు ఓ ప్రజా ప్రతినిధి నేతృత్వంలో నిర్వహిస్తుండగా, గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ఓ ప్రజా ప్రతినిధి అను యాయులు అనధికారంగానూ, అధికారికంగానూ పలుచోట్ల 10 షాపులు నిర్వహిస్తున్నట్లుగా తెలుస్తోంది. దీపావళి మందులు అమ్మకాలకు సంబంధించిన షాపులో లైసెన్సులు ఎక్కువ మొత్తంలో ఇవ్వకుండా కావాలని అధికారులు తక్కువ మొత్తంలో షాపులు ఏర్పాటు చేసి డిమాండ్ క్రియేట్ చేస్తున్నట్లుగా తెలుస్తోంది. ఎక్కువమంది షాపులో నిర్వహించుకోవడానికి అవకాశం కల్పించకుండా నిబంధన పేరుతో ముందుగానే దరఖాస్తుదారులు వెనక్కి వెళ్లిపోయేలా సూచనలు చేస్తున్నట్లుగా వినికిడి.

**రక్షణ చర్యలు ఎక్కడ సారూ.....**

జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు స్థలాలలోనే ఎక్కువగా దీపావళి మందులు అమ్మకాలకు సంబంధించిన షాపులకు అనుమతులు ఇచ్చేందుకు అధికారులు ఆసక్తి చూపిస్తున్నారు. ఒక షాపు నుండి మరో షాపు ఏర్పాటు చేసేందుకు కనీసం మూడు మీటర్ల దూరం ఉండాలనే నిబంధనను గాలికి వదిలేశారు. షాపుల ఏర్పాటుతోపాటు నీళ్ల డ్రమ్ములు, ఇసుక బకెట్లు, అలాగే వాటర్ ట్యాంకులు అందుబాటులో ఉంచుకోవాల్సిన ఆవశ్యకత ఉంది. సహజంగా ప్రతి పనిని వరుస క్రమంలో చేసుకుంటూ ముందుకు వెళతాం. అలాగే అంకెలను కూడా ఒకటి నుండి ప్రారంభమై ముందుకు సాగుతా.. కానీ గుంటూరు జిల్లా ఫైర్ అధికారుల లెక్క వేరే..లి లినా లెక్క... నా ఇష్టంలిలి అంటూ షాపులు కేటాయిస్తున్నారు. ఒకటి తర్వాత రెండు ఆ తర్వాత తొమ్మిది, ఆ తర్వాత పది, ఆ తర్వాత మూడు ఇది గుంటూరు లెక్క. ఎవరికి సిఫారసులు ఉంటే , ఎవరికి బలం ఉంటే, ఎవరికి అధికార గణం నుండి ఆశీస్సులు ఉంటే నెంబర్లతో పని లేకుండా వారు షాపులు ముందు క్రమంలోకి వచ్చేస్తాయి. ఈ వింతైన నెంబర్లు గల సీరియల్ చూసి స్థానికులు నోరేళ్ల పెడుతున్నారు.

## జిల్లాలో 108 క్రాకర్స్ షాపులకు అనుమతులు

దీపావళి మందులు అమ్మకాల కోసం ఏర్పాటు చేసే షాపుల నిర్వహణకు అనుమతి కోరుతూ సుమారు 200 లకు పైగా దరఖాస్తులు అందాయని జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి ఎం శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం విలేకరులతో తెలిపారు. దీపావళి మందులు అమ్మే షాపుల అనుమతులు జారీ చేసే అధికారాన్ని స్థానిక స్టేషను ఆఫీసర్లకు అప్పగించడం జరిగిందని ఆయన వెల్లడించారు. ఎక్కడ ఎటువంటి చిన్న తప్పు దొర్లినా అగ్నిమాపక శాఖ ఉద్యోగుల పైన, వ్యాపారులపైన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. గుంటూరు-1 ఫైర్ స్టేషన్ పరిధిలో 22 దరఖాస్తులకు గాను 13 దరఖాస్తులకు అనుమతులు జారీ చేయడం జరిగిందన్నారు. అలాగే గుంటూరు-2 స్టేషన్ పరిధిలో పాతవి 15 ఉండగా కొత్తగా 10 షాపులు కలిపి 25 షాపులకు అనుమతులు ఇప్పటివరకు ఇచ్చినట్లుగా అధికారులు వెల్లడించారు. షాపు ఏర్పాటు చేయడం కోసం నిర్దిష్ట కొలతలతో పాటు తగిన భద్రత ఏర్పాట్లను కూడా ముందస్తుగానే ఏర్పాటు చేసే విధంగా జిల్లా వ్యాప్తంగా అధికారులకు తగు సూచనలు చేయడం జరిగిందన్నారు. శుక్రవారంతో దరఖాస్తు స్వీక శుక్రవారంతో దరఖాస్తులు స్వీకరణ ప్రక్రియ పూర్తి అయిందన్నారు. అయితే వచ్చిన ప్రతి దరఖాస్తును, అవి ఏర్పాటు చేసే ఏరియాను స్థానిక రెవెన్యూ అధికారులతో కలిసి పరిశీలించిన పిదపనే అనుమతులు జారీ చేయడం జరుగుతుందని వివరించారు. అనుమతులు జారీ చేసే ప్రక్రియ ఇంకా కొనసాగుతుందని, దరఖాస్తుదారులు ఎవరు తొందరపాటు నిర్ణయాలతో నష్టపోవద్దని సూచించారు. గుంటూరు జిల్లా వ్యాప్తంగా ఎక్కడైనా అనుమతులు లేకుండా దీపావళి మందులు అమ్మే షాపులు నిర్వహించినా, దీపావళి మందులు నిల్వలు చేసే గోదాములు గుర్తించిన జిల్లా వాసులు వెంటనే సంబంధిత ఫైర్ స్టేషన్లలో గాని, జిల్లా అధికారులకు గానీ, స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి

**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్:** వాహనదారులు ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని కొత్తపేట సీఐ ఎం వీరయ్య అన్నారు. వరల్డ్ ట్రామా డే సందర్భంగా కొత్తపేట ఏరియాలోని అమృత హాస్పిటల్ వారు రోడ్డు ప్రమాదాల గురించి అవగాహన సదస్సు ఏర్పాటు చేసి ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లు అందజేశారు. ముఖ్య అతిథి లు గా కొత్తపేట సీఐ ఎం వీరయ్య, ట్రాఫిక్ సిఐ ఏ అశోక్ కుమార్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదం సంభవించటంతో వ్యక్తి కుటుంబం ఆర్థిక కష్టాల పాలవుతుందన్నారు. వాహనములు నడుపు ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. అలాగే వాహనాలకు ఇన్సూరెన్స్ చేయించుకోవాలని, ద్విచక్ర వాహనములను నడుపు వారు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలన్నారు. ర్యాష్ డ్రైవింగ్, స్నేక్ డ్రైవింగ్, చేయరాదని, మైనర్స్ నీ వాహనములు నడుపుటకు ఇవ్వకూడదన్నారు. ప్రతి ఒక్కరు కుటుంబాన్ని దృష్టిలో ఉంచుకొని వాహనాలు నడపాలని తెలిపారు.



ఈ కార్యక్రమంలో డాక్టర్ హేమంత్ ఉప్పుటూరి, డాక్టర్ మద్ది వినోద్ కుమార్ గారు పాల్గొన్నారు.



## రోడ్లపై వ్యర్థాలు చైర్ పర్సన్ ఆగ్రహం

**తెనాలి, మేజర్ న్యూస్:** పట్టణంలోని 37 వ వార్డులో మున్సిపల్ చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక శుక్రవారం పర్యటించారు. వార్డులో జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. రోడ్లపై చెత్త, కాల్వల్లో వ్యర్థాలు పేరుకోవడంపై సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్లపై వ్యర్థాలు తొలగించకపోవడం ఏమిటని ప్రశ్నించారు. పారిశుధ్య నిర్వహణలో అలసత్వం ప్రదర్శించవద్దని హెచ్చరించారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఆమె వెంట ప్రజారోగ్య శాఖ అధికారి డాక్టర్ మొవ్వ ఏసు బాబు, అధికారులు ఉన్నారు.

## ఫ్యూచర్ మార్కెట్ మేకర్స్ విజేతగా జేకేసీ కాలేజీ విద్యార్థిని



**గుంటూరు, విద్య మేజర్ న్యూస్:** గుంటూరు జేకేసి కళాశాల కామర్స్ విభాగ ఆధ్వర్యంలో మంగళవారం బీకాం బీబీఏ తృతీయ సంవత్సర విద్యార్థులకు నెక్స్ట్ జనరేషన్ మార్కెట్ మేకర్స్ అనే అంశంపై పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా 400 మంది విద్యార్థులు 12 బృందాలుగా ఏర్పడి వివిధ రకాల ఉత్పత్తులను ఎకో ఫ్రెండ్లీ స్మార్ట్ స్లీప్ మాస్క్, ఐఎ చిప్స్ ఎలక్ట్రి సిటీ, జనరేషన్ షెల్టర్, వెహికల్స్ వెడ్డింగ్ మిషన్, బయోకోల్ ఎయిర్ టాక్సీ తదితర ఉత్పత్తులను ప్రదర్శించారు.ఈ సందర్భంగా తొలి మూడు స్థానాలలో విజేతగా నిలిచిన విద్యార్థినికి మొదటి బహుమతిని అందజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పి. గోపీచంద్,పీజీ కోర్సుల డైరెక్టర్ ఎసార్క్ ప్రసాద్,వైస్ ప్రిన్సిపాల్ కే. సాంబశివ రావు, పి.నాగ సుశీల కామర్స్ విభాగాదిపతి ఎం.అప్పారావు అధ్యాపకులు ఎన్. హరిత అరుణ కుమారి,కె. చరణ్ చౌదరి, ఏ.వెంకటకృష్ణ, కే. అంజనీ దేవి,కే.వేణు, యు. వెంకటేశ్వరరావు, కే.కల్పన విద్యార్థులు పాల్గొన్నారు.

## గుంటూరులో మలబార్ గోల్డ్ డైమండ్స్




**గుంటూరు, విద్య మేజర్ న్యూస్:** ప్రపంచంలో అతి పెద్ద జ్యువెలరీ సంస్థ ఒకటైన మలబార్ గోల్డ్ డైమండ్స్ గుంటూరు షోరూంలో "మైన్ డైమండ్స్" షోని ప్రారంభించింది. మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్ అతి వేగంగా పెరుగుతున్న నమ్మకమైన జ్యూవెలరీ బ్రాండ్ మలబార్ గ్రూప్ సంబందించిన మూలమైన సంస్థ. ఈ సంస్థ తమ గుంటూరు షోరూంలో ప్రత్యేక వజ్రాభరణాలప్రదర్శనను ప్రారంభించారు. ఈ డైమండ్ షోని ముఖ్య అతిథులుగా డాక్టర్.హేమజ మామిడాల, డాక్టర్. కె.వి. పవన్ కుమార్ పెద్ది రమణారావు (వ్యాపారవేత్త) చే, వినియోగదారులు, శ్రేయోభిలాషులు, మలబార్ గోల్డ్ డైమండ్స్ ప్రతినిధుల సమక్షంలోప్రారంభించారు. ఈ డైమండ్ షోలో రోజూ ధరించే నగలు, వివాహ ఆభరణాలు, లైట్ వెయిట్ ఆభరణాలు, పురుషుల ఆభరణాలసముదాయాన్ని అందిస్తున్నారు. మీకు నచ్చి సొంతం చేసుకొనే విధంగా కేవలం మలబార్ గోల్డ్ డైమండ్స్ గుంటూరు షోరూంలో" 17" అక్టోబర్ నుండి" 22 'అక్టోబర్, 2025 వరకు ఈడైమండ్ షో కొనసాగుతుంది. అన్ని బంగారు, అన్కట్, రత్నాభరణాల తరుగు చార్జీలపై 30% వరకు తగ్గింపు పొందండి. వజ్రాభరణాల వజ్రాల విలువ పై 30% వరకు తగ్గింపు పొందండి. వినియోగదారులు కొనుగోలు చేయాలనుకున్న బంగారం విలువలో 10% ముందుగా చెల్లించి అడ్వాన్స్ బుకింగ్ సదుపాయాన్ని పొందవచ్చు. తద్వారా భవిష్యత్తులో పెరిగే బంగారం ధరల నుండి లబ్ది పొందవచ్చు. ఈ ఆఫరు ద్వారా నగలు కొనుగోలు చేసిన వారు, బుక్ చేసిన రోజు ధర లేదా కొనుగోలు చేసిన రోజు ధర, ఏ ధర తక్కువ ఉంటే ఆ ధర చెల్లించే సదవకాశం ఉంది.మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్ నిబద్ధతలో భాగంగా, తమ వినియోగదారులకు 11 న్యాయమైనవాగ్దానాలను అందిస్తుంది. ఖచ్చితమైన ధర, రాళ్ల బరువు, నికర బరువు,ఆభరణాల రాళ్ల విలువతో కూడిన పారదర్శక ధరల పట్టి, ఆభరణాలకు జీవితకాల ఉచిత నిర్వహణ,పాత బంగారుఆభరణాలను తిరిగివిక్రయించేటప్పుడు బంగారం,వజ్రాల పై 100 శాతం విలువ. నూరు శాతం బి.ఐ.ఎస్ హాల్ మార్కుతో ధృవీకరించబడిన స్వచ్ఛమైన హెచ్ యు ఐడి బంగారం, అంతర్జాతీయ ప్రమాణాలకుఅనుగుణంగా 28-పాయింట్ల నాణ్యత పరీక్షలు నిర్వహించిన ఐజిఐ, జిఐఏ ధృవీకరించిన వజ్రాభరణాలు, బైబ్యాక్ గ్యారెంటీ, నాణ్యతను తనిఖీ చేయడానికి క్యారెట్ ఎనలైజర్, జీవితకాల నిర్వహణ,బాధ్యతాయుతమైన మూలాల నుండి బంగారం సేకరణ వంటి వాగ్దానాలను అందిస్తుంది. ఈ కార్యక్రమములో నదీర్ (స్టోర్ హెడ్), జితిన్, గోపికిరణ్ (మార్కెటింగ్ మేనేజర్) మరియు మలబార్ సిబ్బంది పాల్గొన్నారు.

## హత్య కేసులో నిందితుడు అరెస్ట్



**తెనాలి, మేజర్ న్యూస్:** హత్య కేసులో నిందితుడిని తెనాలి త్రీ టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ నెల 14 న తెనాలి పట్టణంలోని చెంచుపేటలో జూటూరి తిరుపతిరావు (60) దారుణ హత్యకు గురైన సంగతి తెలిసిందే. శుక్రవారం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ బి జనార్ధనరావు నిందితుని వివరాలను వెల్లడించారు. బాపట్ల జిల్లా అమర్తలూరు మండలం కొడితాడిపర్రు గ్రామానికి చెందిన తిరుపతిరావు తో అదే గ్రామానికి చెందిన గండికోట వెంకటసుబ్బారావు తండ్రితో ఉన్న విభేదాల కారణంగా హత్యచేసినట్లు తెలిపారు. ముద్దాయి తండ్రి అవమానంతోనే మృతిచెందాడని మరింత కక్ష పెంచుకున్నాడు. ఈ నేపథ్యంలోనే తిరుపతిరావును దారుణ హత్య చేసినట్లు చెప్పారు. మృతుడు అనారోగ్య కారణంగా తెనాలిలో ఉంటున్న తన కుమార్తె వద్ద ఉంటున్నాడు. నిందితుడు కొద్ది రోజు రెక్కీ నిర్వహించి తన పథకాన్ని అమలుచేసినట్లు చెప్పారు. నిందితునిపై ఐదు కేసులు ఉన్నట్లు చెప్పారు. సమావేశంలో త్రీ టౌన్ సీఐ సాంబశివరావు, కరీముల్లా, రూరల్ ఎస్ ఐ ఆనంద్, సిబ్బంది ఉన్నారు.




## కూలిపోయిన వంతెన మరమ్మతులు చేసిన అధికారులు

**నకరికల్లు మేజర్ న్యూస్:** నకరీకల్లు పాతూరు వెళ్లే రోడ్డు మార్గంలో కర్మల సత్రం దగ్గర చిన్న వంతెన వద్ద భారీ వాహనాల రాకతో కల్వర్టు కూలిపోయింది ఈ విషయంపై ప్రజలు అధికారుల దృష్టికి తీసుకెళ్లగా.. వెంటనే స్పందించిన హైవే అధికారుల ఈ సందర్భంగా మరమ్మత్తులు చేపట్టటం జరిగిందన్నారు..వాహనదారులు, బాట చారులు జాగ్రత్తగా వెళ్లాలని పంచాయతీ కార్యదర్శి కేవీ శివప్రసాద్ ప్రజలకు తెలియపరిచారు.



## ఘనంగా శ్రీకృష్ణదేవరాయలు 496 వర్ధంతి

**నరసరావుపేట మేజర్ న్యూస్:** నరసరావుపేట కాపు సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయుల 496వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాపు సంఘ నాయకులు శ్రీకృష్ణదేవరాయుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాపు సంఘ నాయకులు పోతుల శంకర్, రాయల శ్రీనివాసరావు, రామ్‌శెట్టి సుబ్బారావు, అల్లంశెట్టి మోహన్‌రావు, తోట సాంబ, రంగిశెట్టి రామకృష్ణ, రామ్మోహనరావు, మంచాల తిరుపతిరావు, మిర్యాల సుబ్బమ్మ, జక్కా నిర్మల, అంబటి రేణుక, అద్దేపల్లి ఆనందబాబు, గుప్తా శ్రీకాంత్ మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## నేడు మంచినీటి సరఫరా నిలిపివేత

**తెనాలి, మేజర్ న్యూస్:** పురపాలక సంఘ పరిధిలో గాంధీ నగర్ రిజర్వాయర్‌కు సంబంధించిన పైప్‌లైన్ మరమ్మత్తు పనుల కారణంగా 7 వ వార్డు నుండి 11 వ వార్డు వరకు ఉన్న ప్రాంతాలలో శనివారం మంచి నీటి సరఫరా నిలిపివేయనున్నట్లు మున్సిపల్ కమీషనర్ అప్పలనాయుడు తెలిపారు. ఆయా వార్డుల ప్రజలు సహకరించాలని కోరారు.

# భూసార పరీక్షలపై విద్యార్థులకు అవగాహన సదస్సు




**తెనాలి, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని అంగలకుదురు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏపీ మోడల్ స్కూల్లో భూసార పరీక్షల పై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. భూసార పరీక్ష కేంద్రం గుంటూరు నుండి వచ్చిన వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు. మండల వ్యవసాయ అధికారి భూసార పరీక్ష వాటి లాభాల గురించి విద్యార్థులకు తెలియజేశారు తరువాత (ఎస్ టి ఎల్ ) భూసార పరీక్ష కేంద్రం గుంటూరు నుండి ఏవో ఝాన్సీ వాణి రెడ్డి మాట్లాడుతూ స్కూల్ సాయిల్ హెల్త్ ప్రోగ్రాం అనేది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో ఏర్పడిందన్నారు. ప్రిన్సిపల్, సైన్స్ టీచర్, ఆత్మ సిబ్బంది, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త, జిల్లా వ్యవసాయ అధికారి, గ్రామ ఉద్యాన సహాయకులు కలిసి టీం గా ఉంటారని తెలిపారు. ప్రతి మోడల్ స్కూల్ కి రూ.1 లక్ష విలువైన భూసార పరీక్ష మొబైల్ కిట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. భూసార పరీక్ష ఏ ప్రదేశంలో తీయాలి ఎక్కడ తీయకూడదు ఎంత లోతులో తీయాలి అనే విషయాలు భూసార పరీక్ష పత్రాలు వాటిలో ఉన్న పోషక విలువల గురించి విద్యార్థులకు తెలియజేశారు. భూసార పరీక్ష పత్రాల ఆధారంగా ఎరువుల వాడకం చేపడితే రైతులకు పెట్టుబడి తగ్గుతుందని తెలియజేసి వాళ్లకు అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ఎన్ అనురాధ, సైన్స్ టీచర్ ఆర్ శ్రీదేవి, ఏవో గ్రామ ఉద్యాన సహాయకులు జి శివసత్యం బాబు విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా మహిళా,శిశు సంక్షేమ శాఖలో సక్రమంగా పనిచేయాలి





**నరసరావుపేట మేజర్ న్యూస్ :** జిల్లాలోని మహిళా, శిశు సంక్షేమ శాఖను సక్రమంగా పనిచేసేలా చూడాలని, అవసరాన్ని బట్టి పిల్లలను, గర్భవతులను, బాలింత లను రోజువారి కార్యక్రమా లను సక్రమంగా ప్రభుత్వ నిర్దేశిత ప్రకారం జరిగేలా చూడాలని ఆదేశించారు జిల్లా కలెక్టర్ జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ వారితో శాఖా పరమైన సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ యొక్క పనితీరు మెరుగుపరుచుకోవాలని రోజు వారి విధులు ఎప్పటికప్పుడు సరి చూసుకోవాలని ముఖ్యంగా టీనేజ్,ప్రెగ్నెన్సీ, బాల్యవా హాలు జిల్లాలో ఎక్కువగా ఉన్నందున వాటిని తగ్గించుటకు లోప పోషణకు గురి అయిన పిల్లల్ని గుర్తించి వారి యొక్క గృహ సందర్శన ద్వారా సరైన పోషకాహారం యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించ వలసిందిగా ప్రీస్కూల్ హాజరు పెంచవలసిందిగా మరియు జిల్లాలోని ఖాళీ పోస్టులను భర్తీ చేయవలసిందిగా జిల్లాలోని సిడిపిఓ లకు సూపర్వైజర్లకు ఆదేశించడం జరిగింది ఈ సమీక్ష సమావేశం నకు జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారిని ఎం. ఉమాదేవి బాల సంక్షేమ సమితి కార్యాలయ సభ్యులు సౌరిరాజు, వన్ స్టాప్ సెంటర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు వివిధ ఐసిడిఎస్ ప్రాజెక్టుల కు సంబంధించిన సిడిపిఓలు కాంత కుమారి,శ్రీలత, శాంత కుమారి ,అపరంజి జోష్న , వెంకటరమణ,రాజేశ్వరి అందరూ పాల్గొన్నారు.

# అవినీతి కేసులో కోర్టుకు హాజరైన డ్వాక్రా ఏపిఎం సోమశేఖర్

**ప్రత్తిపాడు, మేజర్ న్యూస్:** కాకుమాను మండల డ్వాక్రా వెలుగు ప్రాజెక్ట్ ఏపిఎం సోమశేఖర్, సిసి సుబ్బారావు, యానిమేటర్, గ్రూపు లీడర్లు పొన్నూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకు లక్షల అవినీతి మరియు అధికార దుర్వినియోగం కేసులో గౌరవ కోర్టుకు హాజరయ్యారు. 2023 సంవత్సరంలో జరిగిన ఈ కుంభకోణంలో ఎంతవరకు నిందితులు కోర్టుకు హాజరుకానందున గౌరవ కోర్టు వారి ఆర్డర్ మేరకు కొంతమంది నిందితులు శుక్రవారం కోర్టుకు హాజరయ్యారు. 2019-2024 సంవత్సర కాలంలో జరిగిన డ్వాక్రా కుంభకోణంలో కాకుమాను మండల వెలుగు ప్రాజెక్ట్ ఏపీఎం, సోమశేఖర్ రొంపిచర్ల బదిలీ కాగా, సిసి సుబ్బారావు ప్రత్తిపాడు బదిలీ అయ్యారు. కాకుమాను ఏపీఎంగా సీసీగా పనిచేసిన కాలంలో చాలామంది డ్వాక్రా మహిళలను ఇబ్బంది పెట్టి ప్రభుత్వ సొమ్మును దారి మళ్లించడమే కాక డ్వాక్రా శ్రీనిధి నగదు అవినీతికి పాల్పడ్డారు అప్పటి ప్రభుత్వంలో నాయకుల అండదండలతో లక్షల అవినీతి డ్వాక్రాలో జరిగినందున, బాధితులైన సభ్యులు కోర్టును ఆశ్రయించారు. ఇప్పటి ప్రభుత్వం వచ్చాక 33 డ్వాక్రా గ్రూపుల మీద పనిచేసిన యానిమేటర్ ను విధుల నుంచి తొలగించారు ఈ కేసును అడ్వకేట్ దేవరపల్లి కోటేశ్వరరావు కోటేశ్వరరావు, కోర్టులో న్యాయం కోసం పోరాడుతున్నారు పోరాడుతున్నారు.

# జి.జి. హెచ్‌లో మెలోడీయోసిస్‌పై విజయం



**గుంటూరు మేజర్ న్యూస్:** జి జి హెచ్ ప్రభుత్వ సమగ్ర వైద్యశాల మెలోడీయోసిస్ పై విజయం సాధించింది. గుంటూరు గ్రామీణ మండలం తురకపాలెంకు చెందిన పి. ఎలీషా (42 సంవత్సరాలు) గత ఆగస్టు 21న గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాలలో తీవ్రమైన జ్వరము, కీళ్ల నొప్పులుతో చేరడం జరిగింది. అప్పటికి తురకపాలెంలో కొత్త వైరస్ కనుగొన్నారు అంటూ కొన్ని పుకార్లు నెలకొన్న సందర్భంలో ఈ పేషెంట్ ని కూడా ప్రత్యేక దృష్టితో పరీక్షలు అన్ని కలెక్టర్ ఆదేశాల మేరకు సూపరిండెంట్ ఎస్ ఎస్ వి రమణ ప్రత్యేక శ్రద్ధతో చేయించారు. కానీ ఈ వైరస్ ఉన్నట్లు తెలియరాలేదు. పర్యవేక్షకులు స్వతహాగా ఆర్థోపెడిక్ సర్జన్ కావడంతో మోకాళ్ళ నుండి ఒక లీటర్ ఫ్లూయిడ్ సేకరించి పరీక్షలు నిర్వహించగా అతనికి బర్కొల్డిఎస్ వైరస్ అనగా మెలోడీయోసిస్ ఉందని నిర్ధారించడం జరిగింది. దీని ఆధారంగా రోగికి ప్రత్యేకమైన వైద్యాన్ని రెండు నెలలపాటు అందించడం జరిగింది. ఒక కోర్స్ ద్వారా యాంటీబయోటిక్స్ మరియు మోకాళ్ళకు సంబంధించిన ట్రీట్మెంట్ చేయడం ద్వారా సుదీర్ఘ వైద్య చికిత్సతో ఎలీషా సాధారణ స్థితికి చేరుకోవడం జరిగింది. పి ఎలీషా మాట్లాడుతూ ప్రభుత్వ సమగ్ర వైద్యశాల వైద్యులు ప్రత్యేక పర్యవేక్షణతో ప్రత్యేక శ్రద్ధతో ప్రతి గంట తన ఆరోగ్య పరిస్థితిని కనుక్కుంటూ వైద్యాన్ని అందించారన్నారు. ఇక్కడ మాత్రమే ప్రత్యేక వైద్యం అందించి సాధారణ స్థితికి తీసుకువచ్చారని చెప్పారు. కేవలం వైద్యుల సేవలు, నిరంతర పర్యవేక్షణ కారణమని పేర్కొన్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ , కేంద్రమంత్రి పెమసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యే నసీర్ ప్రత్యేకంగా తురకపాలెం రోగుల్ని పర్యవేక్షించమని ఎటువంటి అవసరమైన తెలియజేయమని అన్ని రకాలుగా సహాయం అందిస్తామని తెలియజేశారని చెప్పారు. జిల్లా కలెక్టర్ పలుమార్లు పర్యటించి రోగి ఆరోగ్య పరిస్థితిని కనుగొన్నారని వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ రఘునందన్ ప్రత్యేకంగా తురకపాలెం కేసుల పైన దృష్టి పెట్టమని ఎప్పటికప్పుడు ఆరోగ్య స్థితిని తెలుసుకుంటూ పర్యవేక్షించారని తెలియజేశారు. డాక్టర్ ఎస్ ఎస్ వి రమణ మాట్లాడుతూ తురకపాలెం ప్రజలు ఏదన్న ఆరోగ్య సమస్య ఉన్నప్పుడు వెంటనే ఆసుపత్రికి రావలసిందిగా ఆలస్యం చేయకూడదని కోరారు. ఇక్కడ వైద్యం అందట్లేదు అన్న అపోహలు నమ్మొద్దని, ఎంతో శ్రద్ధతో వైద్యం అందిస్తున్నామని చెప్పడం కోసం ఎలీషా అనే వ్యక్తి ఒక ఉదాహరణగా ఉన్నారని తెలిపారు. డాక్టర్ తబిత, వారి టీం తురకపాలెంలో వైద్య శిబిరాలు నిర్వహించి వారి ఆరోగ్య పరిస్థితుల్ని పర్యవేక్షించారని చెప్పారు. ప్రజలు ఆరోగ్యంలో ఉండాలని, మంచి అలవాట్లు కలిగి ఉండాలని కోరారు. జనరల్ మెడిసిన్ విభాగ అధిపతి డాక్టర్ పి ఉషారాణి మాట్లాడుతూ ఎలీషా కు సహకారం అందించే విషయంలో ఆర్థోపెడిక్ విభాగం డాక్టర్ అనిల్ కుమార్, వారి బృందం., జనరల్ సర్జరీ విభాగం, వారి బృందం సహకారం అందించారని ప్రతి ఒక్కరు కూడా ప్రయత్న లోపం లేకుండా పనిచేశారని వివరించారు. చికిత్సలో ఉషారాణి ప్రొఫెసర్ అండ్ హెచ్వోడి జనరల్ మెడిసిన్, సి వాసవి ప్రొఫెసర్ జనరల్ మెడిసిన్, అనిల్ కుమార్ ప్రొఫెసర్ ఎన్ హెచ్ వో డి ఆర్థోపెడిక్స్, డాక్టర్ జి ప్రభాకర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ , డాక్టర్ కే ఆశాజ్యోతి పోస్ట్ గ్రాడ్యుయేట్, డాక్టర్ వి స్వర్ణ పోస్ట్ గ్రాడ్యుయేట్ తదితరులు పాల్గొన్నారు

# విలువల ఆధారంగా నాయకత్వాన్ని పెంపొందించుకోవాలి




**గుంటూరు, మేజర్ న్యూస్:** విద్య అనేది కేవలం జ్ఞాన సంపాదనకే పరిమితం కాకుండా, విలువల ఆధారంగా నాయకత్వాన్ని పెంపొందించుకోవాలని ఐసీఎస్ఎస్ఆర్ ఎస్ఆర్సీ హానరరీ డైరెక్టర్ ప్రొఫెసర్ బీ. సుధాకర్ రెడ్డి అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్ యూనివర్సిటీలో, ఐసీఎస్ఎస్ఆర్ ఎస్ఆర్సీ ఆర్థిక సౌజన్యంతో స్కూల్ ఆఫ్ లా అండ్ మేనేజ్మెంట్ స్టడీస్ పరిధిలోని డిపార్ట్మెంట్ ఆఫ్ మేనేజ్మెంట్ స్టడీస్ ఆధ్వర్యంలో "కల్టివేటింగ్ ఎథికల్ బిజినెస్ లీడర్స్" అనే అంశంపై రెండు రోజుల పాటు నిర్వహిం చనున్న జాతీయ సదస్సును శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని "ఎంబెడింగ్ ది సినర్జిటిక్ విజన్ ఆఫ్ ఎస్డీజీఎస్ అండ్ ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్స్ ఇన్ మేనేజ్మెంట్ ఎడ్యుకేషన్ అలైన్డ్ విత్ ఎన్ఈపీ 2020" అనే ఇతివృత్తంతో నిర్వహిస్తున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ మాజీ డీన్ ప్రొఫెసర్ ఏ. సూర్యనారాయణ మాట్లాడుతూ ఆధునిక సంస్థల్లో ఎదురయ్యే నైతిక సమస్యలను ఆచరణాత్మక కోణంలో విశ్లేషించారు. పుదుచ్చేరి యూనివర్సిటీ మేనేజ్మెంట్ స్కూల్‌కు చెందిన ప్రొఫెసర్ యార్లగడ్డ శ్రీనివాసులు భారతీయ తత్వశాస్త్ర సంప్రదాయాల ప్రాధాన్యతను నైతిక నాయకత్వ అభివృద్ధితో అనుసంధానించి వివరించారు. ఐఐటీ హైదరాబాద్ మేనేజ్మెంట్ విభాగాధిపతి డాక్టర్ ఎం. పి. గణేష్ ఆధునిక అభివృద్ధి తత్వాలతో పాటు ప్రాచీన భారతీయ జ్ఞానాన్ని సమన్వయం చేయడం ఎంత అవసరమో వివరించారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వందకుపైగా ప్రతినిధులు హాజరై తమ పరిశోధన పత్రాలను సమర్పించగా, అనేక ఇంటరాక్టివ్ సెషన్లు నిర్వహించబడ్డాయి. ఈ సదస్సు మేనేజ్మెంట్ విద్యార్థులకు మాత్రమే కాకుండా పరిశ్రమ నిపుణులు, యువ పరిశోధకులు, సమాజానికి కూడా మేలుచేసే విలువైన వేదికగా నిలిచింది. కార్యక్రమంలో విజ్ఞాన్ వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ. నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కేంద్రీయ విద్యాలయంలో సమర్థవంతమైన ప్రగతి





**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :** కేంద్రీయ విద్యాలయంలో 2025 సంవత్సరానికి సంబంధించి అధికారులు వార్షిక విద్యా తనిఖీ నిర్వహించారు. (అకాడమిక్ యాన్యువల్ ఇన్స్పెక్షన్) ఈ తనిఖీకి హైదరాబాద్ కు చెందిన సహాయ కమిషనర్ ఎ ఎ ఇజ్రాయెల్ అధ్యక్షత వహించారు. ఆయనతో పాటు వివిధ సంబంధిత అధికారులు తనిఖీ లో హాజరయ్యారు. పాఠశాల వార్షిక పత్రిక "గుంజన్" ను ఆవిష్కరించారు..ఉపాధ్యాయ పరస్పర సంబంధాలు వంటి అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించారు.కమిటీ సభ్యులు తరగతి గదులు, ప్రయోగశాలలు, గ్రంథాలయం, కళా విభాగం మొదలైన అన్ని విభాగాలలో ఉన్న శ్రద్ధ, క్రమబద్ధత మరియు సమర్ధ నిర్వహణను గమనించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను ప్రశంసించారు. విద్యార్థులు చూపిన కళలు, సంగీతం, క్రీడలు మరియు ప్రాజెక్ట్ ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.

**ఈ సందర్భంగా ఏ. ఏ. ఇజ్రాయెల్ ప్రసంగిస్తూ...**

కె.వి సిబ్బంది యొక్క అంకితభావం సమిష్టి కృషి , విద్యా వాతావరణం, క్రమశిక్షణ మరియు విద్యార్థుల ప్రతిభతో ఈ పాఠశాల మొత్తం ప్రాంతానికి ఆదర్శంగా నిలిచింది అన్నారు. ఇక్కడి కార్యకలాపాలు అత్యున్నత స్థాయిలో ఉన్నాయన్నారు.తనిఖీ అనంతరం, పాఠశాల యొక్క విశిష్ట విజయాలను గుర్తిస్తూ,ప్రధానోపాధ్యాయులు జగదీష్ కుమార్ గుప్త కు "అరిస్ " సంస్థ ప్రదానం చేసిన ' ఎక్సలెంట్ స్కూల్ అవార్డు ' ను ఏ. ఏ. ఇజ్రాయెల్ స్వయంగా అందజేశారు. అదనంగా, గుంటూరు లో నిర్వహించిన హిందీ పోటీలలో పాఠశాల మొదటి స్థానం పొందిటం ఎంతో అభినందనయం అని అన్నారు. సమాజ సేవ మరియు సామాజిక బాధ్యతల కోసం పాఠశాలకు "సోషల్ సర్వీస్ సర్టిఫికేట్" కూడా అందించారు. 10వ తరగతి విద్యార్థుల అద్భుత ఫలితాల ఉద్దేశిస్తూ ఉపాధ్యాయులకు ప్రశంసా పత్రాలు అందించారు. ప్రధానాచార్యులు జగదీష్ కుమార్ గుప్తా కమిటీ సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. కమిటీ అందించిన సూచనలు మరియు ఆదేశాలను మా పాఠశాలలో తక్షణమే అమలు పరుస్తాము అని అన్నారు. పాఠశాల నాణ్యత, క్రమశిక్షణ మరియు కార్యక్రమాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకువెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తానని అన్నారు

# దీపావళి బాణసంచాపై తగు సూచనలు ఇచ్చిన ఆర్డిఓ



**గురజాల మేజర్ న్యూస్:** దీపావళి పండుగ సందర్భంగా ఆర్డీవో వి మురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో చర్చ జరిగింది. తదుపరి జారీ చేయబడిన ఆదేశాలు ఇండ్ల మధ్య గాని, షాపుల మధ్య గాని దీపావళి పండుగ సామాన్లు అమ్మట పూర్తిగా నిషేధించబడినవి సదర్ దీపావళి సామాన్లు ఖాళీ ప్రదేశంలో మాత్రమే ఉంచి విక్రయించవలెనన్నారు. ప్రదేశము నందు డ్రమ్ములలో నీళ్లతో నీళ్లతో పాటు ఇసుక బకెట్ల దగ్గర ఉంచవలెను డివిజన్ పరిధిలోని ఫైర్ సిబ్బంది ఫైర్ వాహనంలో సిద్ధంగా ఉండవలెననీ,దీపావళి సామాన్లు అమ్మేవారు తప్పనిసరిగా తగిన అనుమతులు పొందవలెను పోలీసు వారి విక్రయ దారులు వద్ద తగిన సూచనలు పరిశీలించవలెను రాత్రి 10:00 నుండి మన సంఖ్య పెద్దనే పిల్లలు వస్తువులకు దూరంగా ఉంచవలెను తెలియజేయపరిచినది. సమావేశంలో డివిజనల్ పరిధిలోని తాసిల్దార్ సబ్ ఇన్స్పెక్టర్ ఫైర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# విద్యా సంస్థలలోని బాలికల పట్ల పర్యవేక్షణ పెరగాలి



- విద్యార్థులకు బాల్య వివాహాలపైకౌన్సిలింగ్ ఇవ్వాలి
- రక్త హీనత నుండి విద్యార్థులను కాపాడాలి
- జిల్లా సమన్వయ కమిటీ సమావేశమవ్వాలి కలెక్టర్

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** జిల్లాలో రక్త హీనత చిన్నారులు, గర్భిణీలు, బాలింతలపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా అన్నారు. జిల్లా సమన్వయ కమిటీ సమావేశం శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ముఖ్యంగా చిన్నారులు, గర్భిణీలు, బాలింతలలో రక్త హీనత ఉండరాదన్నారు. రక్త హీనత గల వారిని గుర్తించాలని ఆదేశించారు. గ్రామ సచియాలయం స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేయాలని, రక్త హీనత గల వారిని పర్యవేక్షణ చేయాలని సూచించారు. రక్త హీనత గల చిన్నారులు, గర్భిణీలు, బాలింతల జాబితా పక్కాగా తయారు చేయాలని చెప్పారు. రక్త హీనత ఉన్నవారికి పౌష్టిక ఆహారం అందాలని అన్నారు. పోషక ఆహారం అందిస్తున్నప్పటికీ రక్త హీనత ఉండటానికి గల కారణాలు విశ్లేషించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఆరోగ్య అలవాట్లు పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి వారం పరిశీలన చేసి రక్త హీనత మెరుగుదల గమనించాలని, వాటిని రికార్డుల్లో నమోదు చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరి డేటా ఉండాలని చెప్పారు. గ్రామ, మండల స్థాయిలో కూడా కమిటీలు నియమించి పర్యవేక్షణ చేయాలని అన్నారు. ఏ ప్రాంతంలో ఎక్కువ స్థాయిలో రక్త హీనత ఉందో అధ్యయనం చేయాలని, అంగన్వాడీ కేంద్రాలు ద్వారా పౌష్టిక ఆహారాన్ని పక్కాగా పంపిణీ చేయడం జరగాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఐదేళ్ల లోపు చిన్నారులే ఉండాలని, వారిలో వయస్సుకు తగిన ఎత్తు, బరువు, మానసిక ఎదుగుదల వంటి అంశాలను గమనించాలని ఆదేశించారు.

### బాల్య వివాహాలు అరికట్టాలి...

బాల్య వివాహాలు జిల్లాలో అరికట్టాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ అన్నారు. బాల్య వివాహాల పరిస్థితి ఏ గ్రామాల్లో ఉన్నాయో గుర్తించాలని సూచించారు. ఆయా గ్రామాల్లో కమిటీ సభ్యులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. బాల్య వివాహాలు వలన బాలిక ఆరోగ్యంతో పాటు పుట్టే బిడ్డ ఆరోగ్యం పైనా ప్రభావం ఉంటుందని అన్నారు. విద్యా సంస్థలలో చదువుతున్న బాలికల పట్ల కూడా పర్యవేక్షణ ఉండాలని పేర్కొన్నారు. విద్యా సంస్థలలో బాలికలకు ఆరోగ్యం, ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలు వంటి అంశాలపై కౌన్సిలింగ్ ఇవ్వాలని తద్వారా ఆలోచనా విధానం మారుతుందని చెప్పారు. పోక్సో కేసులు నిర్దేశిత కాలంలో పరిష్కారం కావాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా మహిళ శిశు సంక్షేమ అధికారి ప్రసూన, అదనపు పోలీసు సూపరింటెండెంట్ రమణ మూర్తి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి. జ్యోతి బసు, జిల్లా పంచాయతీ అధికారి బి.వి.నాగ సాయి కుమార్, దివ్యాంగుల శాఖ సహాయ సంచాలకులు డి.దుర్గా భాయి, జిల్లా విద్యా శాఖ అధికారి రేణుక, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏపీ ప్రత్యేక రక్షణదళం ఆవిర్భావ దినోత్సవం రాష్ట్రస్థాయి స్పోర్ట్స్ మీట్ 2025 నిర్వహణ



**గుంటూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రత్యేక రక్షణ దళం (ఏపీఎస్ పీఎఫ్) ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్రస్థాయి క్రీడా పోటీలను ఆచార్య నాగార్జున యూనివర్సిటీ, గుంటూరు నందు 14.10.2025 నుంచి ప్రారంభమైనట్లు ఎస్పీ ఎఫ్ విజయవాడ జోన్ కామాండెంట్ ముద్దాడ శంకర్రావు తెలిపారు. ఈ మేరకు జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఈ క్రీడా పోటీలలో భాగంగా 17.10.2025 నాడు వాలీ బాల్ ఫైనల్ లో విజయవాడ జోన్ జట్టు విజేతలుగా నిలవగా, రాజమహేంద్రవరం జోన్ జట్టు వారు రన్నరప్ నిలిచారని వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ఎస్పీ ఎఫ్ విజయవాడ జోన్ కామాండెంట్ ముద్దాడ శంకర్రావుతో పాటు కమాండెంట్ డి.ఎన్.ఏ. భాషా, అసిస్టెంట్ కమాండెంట్లు, ఇన్స్పెక్టర్లు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తడి పొడి చెత్త వేర్వేరుగా సేకరించండి



**తెనాలి, మేజర్ న్యూస్ :** మున్సిపల్ కమీషనర్ రామ అప్పలనాయుడు పట్టణంలోని పలు ప్రాంతాలో శుక్రవారం పర్యటించారు. ఒకటి, రెండు పారిశుధ్య డివిజన్లను సందర్శించారు. సిబ్బంది హాజరు రిజిస్టర్ ని తనిఖీ చేశారు. పారిశుధ్య నిర్వహణ తీరును అడిగి తెలుసుకున్నారు. సచివాలయ సెక్రటరీలు, నగరదీపికలకు పారిశుధ్య నిర్వహణపై పలు సూచనలు, సలహాలు అందించారు. విధుల నిర్వహణలో అలసత్వం వహించరాదన్నారు. పురపాలక సంఘ ఆధ్వర్యంలో అమరావతి కాలనీలో హోమ్ కంపోస్ట్ విధానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హోమ్ కంపోస్టుపై మహిళలకు అవగాహన కల్పించారు. ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్త వేరువేరుగా సేకరించాలని సిబ్బందికి ఆదేశించారు. కార్యక్రమంలో ప్రజారోగ్య శాఖ అధికారి మొవ్వ ఏసు బాబు, కౌన్సిలర్ జయపాల్, శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

## డిజిటల్ టెక్నాలజీతో స్వయం ఉపాధి అభివృద్ధి

ప్రొఫెసర్ డాక్టర్ ఎం.ఎస్ చైతన్య కుమారి
ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం




**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** ఆధునిక సాంకేతిక నైపుణ్యం పెరిగిన నేటి సమాజంలో డిజిటల్ టెక్నాలజీతో స్వయం ఉపాధిని అభివృద్ధి చేసుకోగలమని ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ ఎం.ఎస్. చైతన్య కుమారి తెలిపారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం జనచైతన్య వేదిక హాలులో జరిగిన **"మహిళా నైపుణ్య అభివృద్ధి శిక్షణ"** కార్యక్రమానికి మానవత సెక్రెటరీ కే సతీష్ అధ్యక్షత వహించారు. ప్రొఫెసర్ ఎమ్.ఎస్. చైతన్య కుమారి ప్రసంగిస్తూ టెక్నాలజీ సద్వినియోగం చేసుకోవడం ద్వారా మహిళలు స్వయం ఉపాధి రంగంలో అద్భుతమైన అభివృద్ధి సాధించగలరని వివరించారు. పి. నాగ సుశీల, వైస్ చైర్మన్, మహిళా సాధికారత విభాగం, జెకెసి కళాశాల, సోక్రటీస్ చెప్పిన విజయ రహస్యం ఉదాహరిస్తూ మనిషికి ఉన్న శక్తి ఆత్మవిశ్వాసం విజయానికి నాంది అని కవిత ద్వారా వివరించారు. బి. రాధిక, మేనేజర్, ఏపీ యూత్ సర్వీసెస్ ప్రసంగిస్తూ మహిళలు ఆర్డినరీ నుండి ఎక్స్ట్రాడినరీగా మారడానికి క్రమశిక్షణతో కృషి చేయాలని సూచించారు. ప్రముఖ బ్యూటీషన్, ట్రైనర్ పి. స్వప్న పాల్గొన్న 60 మంది మహిళలకు బ్యూటీషన్ కోర్సులో భాగంగా శారీ డ్రాపింగ్ లేటెస్ట్ హెయిర్ స్టైల్స్ పై ప్రాక్టికల్ శిక్షణ ఇచ్చారు. మహిళల చేత ప్రాక్టికల్ గా చేయించి నేర్పించారు. శిక్షణ పూర్తి చేసిన మహిళలందరికీ సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. అతిధులను ఘనంగా శాలువాలతో సన్మానించారు. డైరెక్టర్లు చావా లక్ష్మి సామ్రాజ్యం, ఉప్పల సాంబశివరావు, వైస్ ప్రెసిడెంట్ డాఃఎ కల్పన, మహిళా విభాగం చైర్మన్ విమల కుమారి, జాయింట్ సెక్రెటరీ ఆనంద్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ మాధవ్, పావని, పింగళి భాగ్యలక్ష్మి, మేనేజర్ రాధాకృష్ణ, శివాజీ, చావా శివాజీ తదితరులు సమన్వయం చేశారు.

## జీఎస్టీ తగ్గింపుతో పేదలకు మేలు

– ఎమ్మెల్యే బూర్ల



**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు ఎ.సి కాలేజీ అసెంబ్లీ హాల్ నందు నిర్వహించిన సూపర్ జీఎస్టీ 2.0 సూపర్ సేవింగ్స్ గుంటూరు ఉత్సవ కార్యక్రమం శుక్రవారం జరిగింది. కార్యక్రమంలో ప్రత్తిపాడు శాసనసభ్యులు డా.బూర్ల రామాంజనేయులు పాల్గొన్నారు. ఈ జీఎస్టీ ఉత్సవ కార్యక్రమంలో తగ్గిన జిఎస్టి వస్తువులకు సంబంధించి బైక్స్, ట్రాక్టర్లు, కిరాణా మరియు వివిధ షాపులను సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... జీఎస్టీ తగ్గింపు వల్ల ప్రతి కుటుంబానికి 15,000 వరకు ఆదా అవుతుందన్నారు. వ్యవసాయం వస్తువులు ఫెర్టిలైజర్లు పెస్టిసైడ్స్, ట్రాక్టర్లు రేటు 12% నుండి 5%కి తగ్గింపు, టీవీలు, ఎ.సిలు రోజువారి నిత్యవసరాలు స్టేషనరీ మందులు, దుస్తులు, పాదరక్షలు, కిరాణా సామాగ్రి వాటిపై తగ్గింపు ఉందన్నారు. రైతులుకి వ్యవసాయ రంగానికి ఆదాయం పెంచే అవకాశాన్ని ఇస్తుందన్నారు. జిఎస్టి తగ్గింపు వల్ల కలిగే లాభాలు స్వయంగా వివరించారు. ప్రజల్లో అవగాహన పెంచే విధంగా ప్రతి వ్యాపార ప్రదేశాల్లో ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిఎస్టి అధికారులు, వ్యాపారస్తులు వివిధ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## వైద్య కళాశాలలు ప్రైవేటీకరణ అమానుషం

– బలసాని కిరణ్ కుమార్



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ చేయడం అమానుషం అని ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ బలసాని కిరణ్ కుమార్ విమర్శించారు. గుంటూరు రూరల్ మండలం జొన్నలగడ్డ గ్రామంలో శుక్రవారం ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ, రచ్చబండ కార్యక్రమం జరిగింది. మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షులు ఆళ్ళ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రత్తిపాడు నియోజకవర్గ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బలసాని కిరణ్ కుమార్ ప్రారంభించారు. కార్యక్రమంలో తెనాలి మరియు ప్రత్తిపాడు నియోజకవర్గ పరిశీలకులు షేక్ గులాం రసూల్, వైసిపి నాయకులు ఇంటూరి అంజిరెడ్డి, వెంకటప్పా రెడ్డి, పిల్లి మేరీ, వంగా నవీన్ రెడ్డి, ప్రత్తిపాడు నియోజకవర్గ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆహార నాణ్యతలో లోపాలుంటే చర్యలు తప్పవ్

- అంగన్వాడీ కేంద్రాలకు ఆహార పంపిణిలో రాజీ పడోద్దు
- కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా

**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** పాఠశాలలు, వసతి గృహాలు, అంగన్వాడీ కేంద్రాలలో పంపిణీ చేసే ఆహారం పక్కాగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా అన్నారు. పి.యం.పోషన్ – డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం కార్యక్రమంపై జిల్లా సమన్వయ కమిటీ సమావేశం శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆహార నాణ్యతలో ఎటువంటి లోపాలు ఉంటే చర్యలు తప్పవని అధికారులను హెచ్చరించారు. వంట సామగ్రి భద్రపరచడం నుండే సరైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎలుకలు, కీటకాలు వంటివి ఆహార పదార్థాలుపై ప్రాకకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు ఉండాలని ఆదేశించారు. శుభ్రమైన నీటిని ఉపయోగించాలని, నీటిని పశువులు, ఇతర జంతువులు తాగకుండా చర్యలు తీసుకోవాలని, దుమ్ము ధూళి పడకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వంట ఏజెన్సీ లు, వంట వారు ఆహార పదార్థాలు తయారీ సమయంలో పూర్తి అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఆహార పదార్థాలు, తాగునీటి వలన అటువంటి సమస్యలు ఎక్కడా ఉత్పన్నం కారాదని స్పష్టం చేశారు. నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. మధ్యాహ్న భోజన పథకం, సంక్షేమ శాఖల అధికారులు, అంగన్వాడీ పర్యవేక్షకులు పూర్తి అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. జిల్లా విద్యా శాఖ అధికారి రేణుక పి.యం.పోషన్ – డొక్క సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం కార్యక్రమం వివరాలను తెలిపారు. కార్యక్రమంపై జిల్లాలో నెలకు రూ.3.32 కోట్లు ఖర్చు చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.జ్యోతి బసు, ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ పి ప్రసూన, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె విజయ లక్ష్మి, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ టి.విజయ లక్ష్మి, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి యు.చెన్నయ్య, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ కె.తులసి, జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి మయూరి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి జె.పద్మ, ప్రాంతీయ పర్యవేక్షక అధికారి జి.సునీత తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కేసులు ఎత్తివేయాలి

– పత్రికా స్వేచ్ఛను కాపాడాలి



ఆర్డీవో కు వినతిపత్రం అందించిన పాత్రికేయులు

**సత్తెనపల్లి రూరల్ , మేజర్ న్యూస్ :** సాక్షి దినపత్రిక సంపాదకులు ధనుంజయ రెడ్డి, ఇతర జర్నలిస్టు మిత్రులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని, పత్రికా స్వేచ్ఛను కాపాడాలని డిమాండ్ చేస్తూ పల్నాడు జిల్లా సత్తెనపల్లి జర్నలిస్టుల ఆధ్వర్యంలో నిరసన తెలియజేసారు. శుక్రవారం ఈ మేరకు సత్తెనపల్లి ఆర్డీవో జీవీ రమణ కాంత్ రెడ్డి కి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సాక్షి ,ఛానల్ పత్రిక పాత్రికేయులు, ఇతర పాత్రికేయ మిత్రులు ఉన్నారు.

# శిక్షణతో... పల్లె పారిశుధ్యం మెరుగుపడాలి

## ఎంపీడీవో బండి శ్రీనివాసరెడ్డి




క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ ల పై ముగిసిన శిక్షణా కార్యక్రమం

**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :** గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణ, పరిశుభ్రత తో కూడిన పచ్చదనం పెంపు ఒకటి అంశాలపై నాలుగు రోజులు పాటు ప్రజాప్రతినిధులకు కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించామని ఎంపీడీవో బండి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో..ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ సజావుగా జరిగే విధానాలు, చెత్త నుండి సంపద తయారీ కేంద్రం లో జరిగే అన్ని కార్యక్రమాలు, ఘన వ్యర్థాల నిర్వహణ, స్వచ్ఛ రథం, హరిత రాయబారుల హక్కులు మరియు అవకాశాలు, గృహ స్థాయి లో తడి, పొడి చెత్త లను వేరు చేసే ప్రక్రియ, బిన్ బ్యాగ్ విధానం, సంపద తయారీ కేంద్రం లో వర్మీ కంపోస్టు తయారీ విధానం, పొడి చెత్త ను బేళ్ళు గా కట్టి అమ్మే విధానం, సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన, నివారణ చర్యలు, తాగునీటి సక్రమ నిర్వహణ పద్ధతులు మొదలగు అంశాల మీద సంపూర్ణ అవగాహన కల్పించినట్లు ఎంపిడిఓ పేర్కొన్నారు. మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో 4 రోజుల పాటు స్థానిక సుస్థిర అభివృద్ధి లక్ష్యాల లోని థీమ్ 5 అయిన పరిశుభ్రత మరియు పచ్చదనం పై మండలం లోని సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శులు, హరిత రాయబారులు, డ్వాక్రా వీ ఓ ఏ లు, స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఒక్కో రోజు పాటు శిక్షణా కార్యక్రమం ను నిర్వహించడం జరిగిందన్నారు.

### మొత్తం 234 మంది ఈ శిక్షణ

నాలుగు రోజులపాటు ప్రజాప్రతినిధులు ప్రభుత్వ ఉద్యోగులు హరిత రాయబారులకు కలిపి మొత్తం 234 మందికి శిక్షణ ఇచ్చామన్నారు. ఈ శిక్షణా కార్యక్రమం కు మాస్టర్ ఆఫ్ ట్రైనర్లు గా డిప్యూటీ ఎంపిడిఓ షేక్ అజీజుర్ రెహమాన్, పంచాయతీ కార్యదర్శులు కుంభ వెంకటేశ్వర్లు, కాల్వపల్లి అంజి రెడ్డి, చిలువూరి కృష్ణ ప్రసాద్, చెల్లంచెర్ల శ్రీనివాస్ రావు లు వ్యవహరించారు. జూనియర్ అసిస్టెంట్ విజయ సుందర్ దాస్, డిజిటల్ అసిస్టెంట్ లు శివ శంకర్, రాకేష్, లక్ష్మణ్, సంపత్, కాశయ్యా, సాల్మాన్, ఎంపీపీ సిబ్బంది శిక్షణా కార్యక్రమం లో పాల్గొన్నట్లు ఎంపిడిఓ ప్రకటించారు.

# పత్తిలో అంతర్ సాగుపై రైతులకు అవగాహన

## ఎన్జీ రంగా విశ్వవిద్యాలయ సంచాలకులు శివన్నారాయణ



**మాచవరం, మేజర్ న్యూస్ :** పత్తిలో అంతర్ సాగుపై రైతులకు వ్యవసాయ క్షేత్ర శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వ్యవసాయ విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకులు డాక్టర్ శివన్నారాయణ హాజరయ్యారు కృషి విజ్ఞాన కేంద్రం దర్శి వారి ఆధ్వర్యంలో పత్తి క్షేత్ర ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాచవరం మండలంలోని శ్రీ రుక్మిణి పురం వేమవరం గ్రామాల్లో సుమారు 70 ఎకరాల్లో పత్తి పంటలను ఈ బృందం పరిశీలించారు ఈ సందర్భంగా డాక్టర్ శివన్నారాయణ మాట్లాడుతూ వర్షాల వల్ల పంటలకు ఆశించే పురుగులను నివారణకు రైతులకు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రామమ్మ కృషి విజ్ఞాన కేంద్రం సిబ్బంది భవ్య వెంకటేశ్వర్లు వివేక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఆధార్ నమోదు పూర్తి చేయాలి



కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో చదువుతున్న విద్యార్థులకు ఆధార్ నమోదు ప్రక్రియను నెల రోజులలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా అన్నారు. విద్యా శాఖ, మహిళ శిశు సంక్షేమ శాఖ, నైపుణ్య అభివృద్ధి సంస్థ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ (డి.ఆర్.డి.ఏ) తదితర శాఖలతో శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జనన ధృవీకరణ పత్రాలు ఉన్నవారు, లేనివారిని గుర్తించాలన్నారు. జనన ధృవీకరణ పత్రాలు లేనివారికి వెంటనే దరఖాస్తులు చేయించి ధృవీకరణ పత్రాలు పొందాలని తద్వారా వెంటనే నమోదు చేయవచ్చని చెప్పారు. నెల రోజుల్లో ప్రక్రియ పూర్తి కావాలని, ప్రతి ఒక్కరూ ఆధార్ లో నమోదై ఉండాలని స్పష్టం చేశారు. ఈ నెల 23 నుండి 30వ తేదీ వరకు ప్రత్యేక ఆధార్ కేంద్రాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలు జిల్లాలో చేపట్టాలని సూచించారు. జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి సంజీవ రావు మాట్లాడుతూ జాబ్ మేళాలు జిల్లాలో నిర్వహిస్తున్నామన్నారు. నర్సింగ్ లో రెండు సంవత్సరాలు అనుభవం కలిగి ఉన్న ఎస్.సి అభ్యర్థులకు ఎస్.సి కార్పొరేషన్ సహకారంతో జర్మనీ భాషలో శిక్షణ ఇవ్వడం జరుగుతోందని తెలిపారు. సాఫ్ట్ స్కిల్స్ శిక్షణ, పారిశ్రామిక వేత్తలుగా తయారు కావడానికి ప్రోత్సాహం ఇచ్చుటకు చర్యలు చేపట్టడం జరుగుతోందని వివరించారు. ఈ సమావేశంలో డిగ్రీ కళాశాలల ప్రాంతీయ సంయుక్త సంచాలకులు కళావతి, ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ పి ప్రసూన, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె విజయ లక్ష్మి, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ టి.విజయ లక్ష్మి, జిల్లా విద్యా శాఖ అధికారి రేణుక, తదితరులు పాల్గొన్నారు.

# జీవన ఎరువుల వాడకం వల్ల భూమిలో భౌతిక స్థితి మెరుగుపడుతుంది



**మాచవరం, మేజర్ న్యూస్ :** జీవన ఎరువులు వాడకం వల్ల భూమిలో భౌతిక స్థితి మెరుగుపడి పంటలు బాగా పండుతాయి అని నరసరావుపేట ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త నగేష్ అన్నారు. శుక్రవారం మాచవరం రైతు సేవా కేంద్రంలో రైతులకు జీవన ఎరువులతో భూసార పరీక్షలు అనే కార్యక్రమం పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మరో శాస్త్రవేత్త సత్య గోపాల్ మాట్లాడుతూ. పంటలకు అవసరమైన నత్రజని పొటాష్ భాస్వరం ఎరువులతో పాటు వివిధ రకాల సూక్ష్మ పోషకాలు తీసుకువచ్చి పంటల అభివృద్ధికి దోహదపడాలన్నారు వాము అనే మైకో రాజా వాడకం వల్ల భూమి లోపల వాతావరణం వీర్ల అభివృద్ధి జరుగుతుందన్నారు వీటిని సమర్థవంతంగా వినియోగించడం వల్ల ఆరోగ్యకరమైన పంటలు నాణ్యమైన పంట దిగుబడులు వస్తాయని శాస్త్రవేత్త అన్నారు ఈ కార్యక్రమంలో 30 మంది రైతులు పాల్గొన్నారు ఎంపీఈవోలు శ్రీనివాసరావు గోపికృష్ణ ప్రియాంకలు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీలు అమ్మొద్దు...

# ప్రజల కడుపు కొట్టొద్దు



**మాచవరం, మేజర్ న్యూస్ :** మెడికల్ కాలేజీల్ని నమ్మొద్దు! ప్రజల కడుపు కొట్టొద్దు! ప్రజల పక్షాన వైసిపి పోరాటం చేస్తుందని గురజాల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కాశీ మహేష్ రెడ్డి అన్నారు. వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మాచవరం మండలంలోని నాగేశ్వరరావు తండా, శ్రీరుక్మిపురం గ్రామాలలో మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణకు కోటి సంతకాల సేకరణ, రచ్చబండ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ షీట్ మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి రాగానే వైయస్ జగన్మోహన్ రెడ్డి 17 మెడికల్ కాలేజీల్ని సాంక్షన్ చేపించి, ఐదు కళాశాలను ప్రారంభించడం జరిగిందని, ఆయన అన్నారు. పల్నాడు ప్రాంతానికి మణిహారంగా ఉన్న మెడికల్ కాలేజీ కి 500 కోట్లు శాంక్షన్ చేయించి నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందని ఆయన అన్నారు. రాష్ట్రంలో కోటి సంతకాలు చేయించి, గవర్నర్ దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని, అవసరమైతే కోర్టుకెళ్లి అయినా ప్రైవేటీకరణ కాకుండా చూడగలుగుతామని ఆయన అన్నారు. ప్రతి గ్రామంలో రచ్చబండ కార్యక్రమం ఏర్పాటు చేస్తుంటే అధికారంలో ఉన్నవారు మా దగ్గరకు రాకపోయినా వైసీపీ ప్రజల సమస్యలపై పోరాటాలు చేస్తున్నారని ప్రజలు తెలియజేస్తున్నారని అన్నారు. ప్రభుత్వపరంగా మెడికల్ సీట్ 15 వేలకు వస్తే, ప్రైవేటుపకారంగా 30 లక్షలు పెట్టి సీటు కొనుక్కోవాల్సి వస్తుందని ఆయన అన్నారు. జగన్మోహన్ రెడ్డి వచ్చిన తర్వాత తండాలను పంచాయతీలుగా చేసి సుపరిపాలన అందించడం జరిగిందని ఆయన అన్నారు. కోటి సంతకాల పత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ మద్దు ప్రసాద్, జడ్పిటిసి జువ్విని బోయిన శివ యాదవ్, ఎంపీపీ దారం అంబులమ్మ లక్ష్మీరెడ్డి, ఎంపీ తండా సర్పంచ్ బాలాజీ నాయక్, ఎంపీటీసీ శ్రీశైలం నాయక్, బాబురావు నాయక్, మండల యూత్ కన్వీనర్ ముండ్లపాటి చిన్న ఆంజనేయులు, వైసీపీ జిల్లా కార్యదర్శి జిలుగు వెంకట నరసింహారెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షులు అంబటి కోటయ్య, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ వంకాయల రమేష్, అన్నంగి వెంకటేశ్వర్లు, కుర్ర రామారావు, గుర్రం.గురువారెడ్డి, కవాటి కిషోర్, షేక్ మహమ్మద్ జానీ, సిహెచ్ గురవయ్య, అనిల్, హుస్సేనయ్య, రోసియ్య మాబు, చింతా రెడ్డి పుల్లారెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గారపాటి సింగరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 3 నుండి మున్సిపల్ కార్మికుల సమ్మె




**వినుకొండ మేజర్ న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీలలో పనిచేస్తున్నటువంటి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సమస్యలు పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం విఫలం చెందిందని సమస్యల పరిష్కారానికి నవంబర్ 3వ తారీకు నుండి రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికుల సమ్మెలోకి వెళుతున్నారని అందులో భాగంగా దశల వారి నిరసన కార్యక్రమాలు తెలియజేస్తున్నామని, అందులో భాగంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా రాష్ట్రంలో అన్ని మున్సిపాలిటీల్లో మహాత్మా గాంధీ విగ్రహాలకు కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రాలు ఇవ్వటం జరుగుతుందని, అందులో భాగంగా ఈరోజు నరసరావుపేట రోడ్ లో పెట్రోల్ బంకు పక్కన ఉన్నటువంటి మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని %ూ×ుఖజ% నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ సందర్భంగా బూదాల మాట్లాడుతూ:– "రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల సమస్యల పట్ల చిన్నచూపు చూస్తుందని గత రెండు సంవత్సరాలుగా మునిసిపాలిటీలో మరణించిన కార్మికుల స్థానంలో వారి పిల్లల్ని గాని వారి భార్యను గాని నియమించటంలో విఫలం చెందిందని మరణించిన కార్మికులు కుటుంబీకులకు వెంటనే ఔట్సోర్సింగ్ విధానంలో ఉద్యోగాలు నియమకాలు జరగాలని 12 పి ఆర్ సి ప్రకటించి 30% మధ్యంతర భృతి అయ్యార్ ఇవ్వాలని, పర్మిట్ కార్మికులకు పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని, అదేవిధంగా డైలీ వేజ్ కార్మికులను హౌస్పోర్సింగ్ రంగంలోకి తీసుకోవాలని హౌస్ కోచింగ్ పారిశుధ్య ఇంజనీరింగ్ కార్మికుల పదవి విరమణ వయసు 60 నుండి 62 సంవత్సరాలకు పెంచాలని మున్సిపాలిటీ లో పనిచేస్తున్న కార్మికులకు మున్సిపాలిటీలో కాలనీ నిర్మించి ఇవ్వాలని, బదిలీ కార్మికులను పూర్తి కాలపు కార్మికులుగా కొనసాగించాలని ఈ సమస్యలు పరిష్కారం కోసం నవంబర్ 2వ తారీకు వరకు దశల వారి నిరసన కార్యక్రమం నిర్వహిస్తామని ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మిక సమస్యలను పరిష్కరించినట్లయితే సమ్మె చేసేంతవరకు వెళ్ళనీకుండా ప్రభుత్వం సహకరించాలని లేనిపక్షంలో నవంబర్ 3వ తారీకు నుండి సమ్మెలోకి వెళ్తామని బూదాల శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్ సీనియర్ నాయకులు సంపెంగల అబ్రహం రాజు, సాయి, కంచర్ల కోటేశ్వరావు, మార్తమ్మ, కొండమ్మ, ఏసు, మరియమ్మ, కొప్పురపు మల్లికార్జున, పిన్నబోయిన వెంకటేశ్వర్లు, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సంక్షేమ వసతి గృహ భవనాల ముఖ చిత్రం మారాలి



- ఆహ్లాదకర వాతావరణంతో విద్యార్థుల్లో ఆరోగ్యం మెరుగు
- దీపావళి తర్వాత టిట్కో గృహాలలో గృహ ప్రవేశాలు
- రూ.331 కోట్లతో ఏడు ప్రాజెక్టులు అభివృద్ధి

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ భవనాలలో నడుస్తున్న సంక్షేమ వసతి గృహాల ముఖ చిత్రాలు మారాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా అన్నారు. వివిధ ఇంజనీరింగ్, సంక్షేమ శాఖలతో శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. వసతి గృహాల భవనాలు సుందరంగా, ఆహ్లాదకరంగా మారాలని తద్వారా అందులో ఉంటున్న విద్యార్థుల మానసిక స్థితిలో మార్పు వస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. పరిసరాల ప్రభావం వారి ఆలోచనలు ఉన్నతంగా మార్చుటకు దోహదం చేస్తుందని అన్నారు. ప్రభుత్వ భవనాల్లో ఉన్న 20 సాంఘిక సంక్షేమ వసతి గృహాలు, 8 బిసి సంక్షేమ వసతి గృహాలు, 3 గిరిజన సంక్షేమ వసతి గృహాలతో సహా అంగన్వాడీ కేంద్రాలలో అవసరమగు మౌలిక సదుపాయాలు గుర్తించాలని ఇ.డబ్ల్యూ. ఐ.డి.సి, గిరిజన సంక్షేమ శాఖ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రతి అవసరాన్ని గుర్తించి జాబితా తయారు చేయాలని, తగిన అంచనాలు తయారు చేయాలని అన్నారు. ప్రతి వసతి గృహం రూపురేఖలు మారాలని స్పష్టం చేశారు. విద్యార్థులకు పరిశుభ్రమైన పరిసరాలు, రక్షిత తాగునీరు, ఆహ్లాదకర వాతావరణం అందాలని వివరించారు. విద్యార్థుల ఆరోగ్యానికి, వారిలో సృజ నాత్మకత పెరుగుటకు ప్రతి అంశం దోహదం కావాలని పేర్కొన్నారు. రహదా రుల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని, నాణ్యతలో రాజీ పడరాదని స్పష్టం చేశారు. గృహ నిర్మాణంలో స్లాబ్ వేయుటకు సిద్ధంగా ఉన్నవాటిని పూర్తి చేయాలని, దీపావళి తర్వాత టిట్కో గృహాలలో ఇళ్ల ప్రవేశాలు ఉండాలని గృహ నిర్మాణ సంస్థ అధికారులను ఆదేశించారు.

## అమృత్ పథకం పనులు వేగంగా పూర్తి చేయాలి..

ప్రజా ఆరోగ్య శాఖ పర్యవేక్షక ఇంజనీర్ డి.శ్రీనివాసులు మాట్లాడుతూ అమృత్ పథకం కింద ఏడు ప్రాజెక్ట్ లకు రూ.331 కోట్లు మంజూరు అయ్యిందన్నారు. తక్కెళ్ళపాడు నుండి బుడంపాడు వరకు పైపు లైన్లు వేసి ఏటుకూరు గ్రామం వద్ద ఐదు లే అవుట్లకు నీరు ఇచ్చుటకు పనులు చేపడుతున్నామని వివరించారు. గోరంట్ల వద్ద రిజర్వాయర్ పూర్తి చేయడం ద్వారా చుట్టు ప్రక్కల గ్రామాలకు కూడా నీరు అందించే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. రహదారులు, భవనాల శాఖ పర్యవేక్షక ఇంజనీర్ శ్రీనివాస మూర్తి, జాతీయ రహదారులు సంస్థ అధికారి, టిడ్కో పర్యవేక్షక ఇంజనీర్ ఉమా శంకర శాస్త్రి గృహ నిర్మాణ సంస్థ జిల్లా అధికారి ప్రసాద్ లు వారి శాఖలలోని అభివృద్ధి పనులను వివరించారు. మన బడి – మన భవిష్యత్తు కార్యక్రమంలో 223 పనులు పూర్తి చేశామని, పి.యం.శ్రీ (పీఎంశ్రీ) క్రింద 71 పనులు పూర్తి చేశామని, 10 పనులు పూర్తి అయ్యే దశలో ఉన్నాయని సర్వ శిక్షా అభియాన్ కార్యనిర్వహక ఇంజనీర్ రవీంద్ర తెలిపారు. చిన కాకాని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆటిజం కేంద్రాన్ని తయారు చేస్తున్నామని చెప్పారు. నగర పాలక సంస్థ పర్యవేక్షక ఇంజనీర్ సుందరరామి రెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి యు. చెన్నయ్య, మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారి ప్రసూన, ఎం.ఎస్.ఐ.డి.సి తదితర శాఖల అధికారులు హాజరై తమ శాఖల పరిధిలో చేపడుతున్న పనుల వివరాలను తెలిపారు.

# మాకు న్యాయం జరగాలంటే నిజనిర్ధారణ కమిటీ వేయాలి



**రాజుపాలెం మేజర్ న్యూస్ :** కోటనెమలిపురి గ్రామంలో రెండు వర్గాల మధ్య ఏర్పడిన స్థలం వివాదం రాజుకొని కులాల, మతాల వరకు వెళ్లేందుకు దారితీస్తుంది. ఈ వివాదం కట్టడి చేసేందుకు అధికారులు ఇరువర్గాల మధ్య అనేక సంధి ప్రయత్నాలు కొద్దిరోజులుగా చేస్తున్నప్పటికీ ఫలితం లేదు. ఈ సందర్భంగా గ్రామంలోని యస్సీ కాలనీవాసులు శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించి వారు మాట్లాడుతూ గ్రామంలో అగ్రకులస్తులు మాపై కన్నెర్ర చేసి, మేము ఏర్పాటు చేసుకున్న అంబేద్కర్ విగ్రహం వద్ద గల స్థలం వారికి చెందేలా పలు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలో గత కొన్ని రోజు ల నుండి మండల స్థాయి అధికారుల నుండి జిల్లా స్థాయి అధికారుల వరకు సంధి ప్రయత్నాలు చేస్తున్నారు. వివాదం లోనున్న స్థలం వారికే దక్కాలని కోర్టు నుండి స్టేటస్ కోర్ కూడా తెచ్చుకున్నారు. ఎస్సీలంతా క్రిస్టియన్లంటూ మాపై మత పరమైన ఆరోపణలు చేస్తున్నారు. మత, కుల పరమైన వ్యాఖ్యలు చేస్తూ వివాదాస్పదమైన మాటలకు తావిస్తున్నారు. దీనిపై చర్యలు తీసుకొని స్థలం వివాదంలో నిజనిర్ధారణ కమిటీ ఏర్పాటు చేసి, వివాదాస్పదమైన స్థల సమస్యను శాంతియుతంగా పరిష్కరించాలని, అధికారులకు వారు విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ నాయకులు, ఎస్సీ కాలనీ వాసులు పాల్గొన్నారు.

# సిపిఆర్ తో హృదయ శ్వాస కోశ పునర్జీవనం

## – డాక్టర్ ఆర్ శ్రీనివాస్




**రాజుపాలెం మేజర్ న్యూస్ :** శుక్రవారం పల్నాడు జిల్లా రాజుపాలెం మండలంలోని కోట నెమలిపురి ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అనుపాలెం గ్రామంలో సి పి ఆర్ పైన శిక్షణ, ప్రతిజ్ఞ చేయించడం జరిగింది, ఇది ఎవరైనా శ్వాస తీసుకోవడం తేడా హృదయ, స్పందన ఆగిపోయి నప్పుడు చేసే అత్యవసర ప్రాణాలను కాపాడే ప్రక్రియ అని తెలియపరిచారు. సిపిఆర్ అనగా సి కార్డియో గుండెకు సంబంధించినది. పి పల్మనరీ ఊపిరితిత్తులకు సంబంధించినది. ఆర్ రిసషిటేషన్ పునరుద్ధరణ లేదా తిరిగి బ్రతికించడం అని తెలియపరిచి అక్కడి వారందరిచే ప్రతిజ్ఞ చేయించి సిపిఆర్ పైన శిక్షణ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆశాలు సుజాత, ఆయుష్ సిబ్బంది లక్ష్మినారాయణ, యోగా టీచర్ వెంకటరమణ, గ్రామ పెద్దలు మారతమ్మ, అలేఖ్య, ఎస్తేరు రాణి, తిరుపతయ్య పాల్గొన్నారు, ఈ శిక్షణ కార్యక్రమం ఈ వారం రోజులు ప్రతి గ్రామంలో ఉంటుందని డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి తెలియపరిచారు.

# పోలీస్ సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి

## – ఎస్పీ వకుల్ జిందాల్



**గుంటూరు జిల్లా క్రైమ్, మేజర్ న్యూస్ :** జిల్లాలోని పోలీస్ సిబ్బంది సమస్యల పరిష్కారానికి తగిన ప్రాధాన్యత ఇస్తున్నట్లు గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. శుక్రవారం గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ సిబ్బంది వినతులు మరియు సమస్యల పరిష్కారానికై "పోలీస్ స్టాఫ్ గ్రీవెన్స్ డే" కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ పోలీస్ సిబ్బంది నుండి వివిధ వినతులు, ఫిర్యాదులను స్వీకరించి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మొత్తం 15 మంది పోలీస్ సిబ్బంది తమ బదిలీలు, సర్వీసు సంబంధిత సమస్యల పరిష్కారానికి వినతి పత్రాలు సమర్పించగా, వాటిపై ఎస్పీ సానుకూలంగా స్పందించి, తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీస్ సిబ్బంది సంక్షేమం, వారి వినతుల పరిష్కారం పట్ల పోలీస్ శాఖకు అత్యంత ప్రాధాన్యత ఉందని ఎస్పీ తెలిపారు. సిబ్బంది తమ సమస్యలను నేరుగా ఎస్పీ కార్యాలయానికి వచ్చి తెలియజేయవచ్చని కూడా ఆయన పేర్కొన్నారు. విధి నిర్వహణలో పోలీస్ సిబ్బంది నిబద్ధత, క్రమశిక్షణ, సమయపాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి ఉత్తమమైన పోలీస్ సేవలు అందించాలని, ప్రజల్లో భరోసా కల్పించే విధంగా కృషి చేయాలని ఎస్పీ గారు సూచించారు.

# పోలీస్ అమరవీరుల దినం ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా ఎస్పీ



**గుంటూరు జిల్లా క్రైమ్, మేజర్ న్యూస్ :** ఈనెల 21 న దేశవ్యాప్తంగా నిర్వహించబడనున్న **"పోలీస్ అమరవీరుల దినం – 2025"** కార్యక్రమం మంగళగిరిలోని ఎ.పి.ఎస్.పి 6వ బెటాలియన్ ఆక్టోపస్ గ్రౌండ్ వద్ద జరుగుతున్న ఏర్పాట్లను గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ అమరవీరుల స్తూపం, వీవీఐపీ మరియు వీఐపీల కూర్చునే వేదికలు, పోలీస్ గార్డ్ ఆఫ్ హానర్ ప్రాంతం, స్టేజి నిర్మాణ పనులు మరియు ఇతర లాజిస్టిక్ ఏర్పాట్లను సమీక్షించి, పలు ముఖ్య సూచనలు అందజేశారు. నిర్మాణ పనులను నిర్దేశిత సమయానికి పూర్తి చేయాలని, ప్రతి విభాగం సమన్వయంతో, కచ్చితత్వంతో పనిచేయాలని, అమరవీరుల త్యాగాలను ప్రతిబింబించేలా కార్యక్రమాన్ని గౌరవప్రదంగా మరియు అద్భుతం గా నిర్వహించాలన్నారు. అమరవీరుల స్ఫూర్తిదాయక చిత్రాలు, విధి నిర్వహ ణలో ప్రాణత్యాగం చేసిన పోలీసు సిబ్బంది ధైర్య సాహసాలను ప్రతిబింబించే ఫోటో గ్యాలరీ ఏర్పాటుకు సంబంధించిన ప్రదేశాన్ని ఎస్పీ పరిశీలించారు. అదేవిధంగా, గ్యాలరీ రూపకల్పనపై సంబంధిత అధికారులకు వివరమైన సూచనలు అందజేశారు. కార్యక్రమంలో ఎస్పీతో పాటు ఎ.పి.ఎస్.పి 6వ బెటాలియన్ ఇన్‌చార్జి కమాండెంట్ ఎ. మురళీ, గుంటూరు జిల్లా అదనపు ఎస్పీ (ఎల్ అండ్ ఓ) రవికుమార్, నార్త్ డిఎస్పీ మురళీ కృష్ణ, ట్రాఫిక్ డిఎస్పీ బెల్లం శ్రీనివాసరావు, ఎస్ బి సిఐ అలహరి శ్రీనివాసరావు, ఎ.పి.ఎస్.పి బెటాలియన్ అధికారులు, ఇంజినీరింగ్ మరియు టెక్నికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పల్లపాడు గ్రామ రైతులకు యూరియా కొరత లేకుండా చూస్తాం



**జాయింట్ కలెక్టర్ అషుతోష్ శ్రీవాస్తవ**

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** వట్టిచెరుకూరు మండలం, పల్లపాడు గ్రామం, రబి లో వేయబోయే పంటలకు మిరప, మినుములు, మొక్కజొన్న పంటలకు యూరియా అవసరం అని పల్లపాడు గ్రామ రైతులు గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్ అషు తోష్ శ్రీవాస్తవ ని అభ్యర్థించారు. రబి 2025 నకు గాను ఎరువుల రిక్విరిమెం ట్ ప్రిపేర్ చేసుకుని పొలం పాసుబుక్ ఆధారం గా ఎరువుల పంపిణి చెయ్యాల ని మండల వ్యవసాయధికారి వట్టిచెరుకూరు ని ఆదేశించా రు. యమ్రు వి హెచ్ ఎ ను యమ్రు, పల్లపాడు గ్రామాల్లో పంటల వివరాలు అడిగి తెలుసు కున్నారు. వరి కి అవసరమైన మూడవ డోస్ కి వాడే యూరియా ని కూడా అవసరాన్ని బట్టి మండలం కి అందచేస్తాను అని భరోసా ఇచ్చారు. ఈ కార్య క్రమం లో గుంటూరు ఆర్డీఓ, వట్టిచెరుకూరు తహసిల్దార్, వట్టిచెరుకూరు ఎం.ఏ.ఓ, వి. హెచ్.ఏ నాగమణి, వి.ఎ.ఎ వైష్ణవి, పల్లపాడు రైతులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో ప్రజలు దీపావళిని జరుపుకోవాలి



**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :** ప్రజలు ప్రశాంత వాతావరణంలో దీపావళిని జరుపుకోవాలని సత్తనపల్లి ఆర్డీవో రమణ కాంత్ రెడ్డి ఆకాంక్షించారు. శుక్రవారం పట్టణంలో తాత్కాలిక తపాసుల విక్రయ దుకాణాల ఏర్పాటు కు స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఆయనతోపాటు తహశీల్దార్ చక్రవర్తి, మున్సిపల్ కమిషనర్ ఆనంద్, స్టేషన్ హౌస్ ఆఫీసర్, ఫైర్ డిపార్ట్మెంట్ వారితో కలసి పట్టణంలోని తారక రామాసాగర్ ఎదురుగా ఉన్నటువంటి ఖాళీ స్థలంలో షాపులు ఏర్పాటు కొరకు, పార్కింగ్ కొరకు పరిశీలించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా, ఎలాంటి ప్రమాదములు జరగకుండా ఉండే విధంగా షాపులు ఏర్పాటు చేసుకోవాలన్నారు .యజమానులకు తగు సలహాలు సూచనలు చేయడమైనది.

# ఏపీ ఎన్జీవోస్ ఎన్నికల పూర్తి

**వినుకొండ మేజర్ న్యూస్:** ఏపీ ఎన్జీ జిఓ అసోసియేషన్ వినుకొండ ఎన్నికల అధికారిగా అప్పారావు పల్నాడు జిల్లా ఈరోజు న ఎన్నికల షెడ్యూల్ ప్రకారము, నామినేషన్లు స్వీకరించుటం జరిగినది. నామినేషన్ కార్యక్రమంలో పి.సుధాకర్ రెడ్డి వరప్రసాద్ ప్యానల్ తరపున 11 పోస్టులకు గాను, 11 నామినేషన్ మాత్రమే సమర్పించుట జరిగినది. సాయంత్రం ఐదు గంటల వరకు ఏ ఇతర నామినేషన్లు, రానందువలన ఎన్నికల అధికారి ఇ వి,అప్పారావు ప్యానల్ 11 మందిని ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు,ప్రెసిడెంట్ గా పెద్దిరెడ్డి సుధాకర్ రెడ్డి, సెక్రెటరీ గా పరిసపోగు వర ప్రసాద్, ట్రెజరర్ గా యస్ రామస్వామి , వైస్ ప్రెసిడెంట్స్ గా రోడ్డా వెంకటేశ్వర రెడ్డి , పి బాలస్వామి , వెంపటి శ్రీనివాస్ రావు, సంయుక్త కార్యదర్శిలు గా చిన గోవిందు ,రమణారావు నాయక్ . కమలాకర్ గారు, వుమెన్ జాయింట్ సెక్రటరీ గా డి.రమాదేవి అసోసియేట్ ప్రెసిడెంట్గా ఇస్మాయిల్ ఏకగ్రీవంగా ప్రకటించడమైనది . ఈ ప్యానల్ సభ్యులు ఈరోజునుండి మూడు సంవత్సరములు లేదా తదుపరి ఎన్నికలు జరుగువరకు కొనసాగింపబడుదురు. కార్యక్రమంలో సహాయ ఎన్నికల అధికారిగా ఆనంద్ నాథ్ గారు పరిశీలకులుగా రామయ్య గారు వ్యవహరించి ఉన్నారు. కార్యక్రమంలో పలనాడు జిల్లా ఎడాక్ ఏపీఎన్జీవోస్ చైర్మన్ మర్లపాటి రామకృష్ణ మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యాంసుందర్ శ్రీనివాస్ గారు స్టేట్ వైస్ ప్రెసిడెంట్ నాగుర్ షరీఫ్ ముఖ్య అతిథులు, సిబ్బంది పాల్గొన్నారు